

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
12 పేజీలు , మంగళవారం | నవంబర్ 28, 2023 | www.navatelangana.com

6 గ్యారంటీలే తెలంగాణకు శ్రీరామ రక్ష



వివరాలు 7లో

బండారిని భారీ మెజార్టీతో గెలిపించాలి



వివరాలు 8లో

ఓటర్ చూపు
ఏ పార్టీ వైపు...



15 నియోజకర్గాల పరిధిలో

నగరంలోని 15 నియోజకర్గాల పరిధిలో మొత్తం 45,36,852 లక్షల మంది ఓటర్లుండగా, ఇందులో పురుషులు 23,22,623 ఉన్నారు. మహిళలు 22,13,902 ఉండగా, ఇతరులు 327 మంది ఉన్నారు. కొత్తగా 18 నుంచి 19 ఏండ్ల ఓటర్లు 77,522 ఉన్నారు. ఇక 20 నుంచి 29 వయస్సున్న వారు 7,24,364 ఓటర్లుండగా, 30 నుంచి 59 వయస్సు గల ఓటర్లు 30,68,513లక్షల మంది ఉన్నారు. 60ఏండ్లు దాటిన వారు 6,66,453 మంది ఉన్నారు. ఇంటి నుంచి ఓటు వేసేందుకు 838 మంది దరఖాస్తు చేసుకోగా, 733 మందికి అధికారులు అనుమతులిచ్చారు. వారిలో 80ఏండ్ల వృద్ధులు 653కాగా 80 వికలాంగులున్నారు. అయితే ఈసారీ ఎవరి ఓటు పడు పడుతుందోనని అభ్యర్థులు టెన్షన్‌కు గురవుతు న్నారు. యువకులు ఎటుపైపు ఉన్నారోనని జంకుతున్నారు. ముఖ్యంగా 30 నుంచి 59 మధ్య వయస్సున్నవారు 30, 68,513 లక్షల మంది ఓటర్లుండడం తో వారు ఎటు వైపు మొగ్గుచూపుతారో ఆ పార్టీకే అధిక శాతం లాభం చేకూరే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

- 15 నియోకవర్గాలో 45,36,852 ఓటర్లు
- పురుషులు 23,22,623
- మహిళలు 22,13,902
- 30లక్షలకు పైగా 30 నుంచి 59 మధ్య ఏండ్లున్న ఓటర్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

శాసనసభ ఎన్నికల ప్రచార ఘట్టం తుది అంకానికి చేరింది. మంగళవారం సాయంత్రం 5గంటల కల్లా ప్రచార గడువు ముగుస్తుండడంతో అన్ని పార్టీలు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో తలమునకల య్యాయి. ఎన్నికలపర్వంలో ఇప్పటి దాకా జరిగింది ఒకెత్తయితే ఈ కొద్ది గంటలు మరోఎత్తు కావడంతో అన్ని పార్టీల అభ్యర్థులు ఆయా ప్రాంతాల్లో క్రియాశీలకంగా ఉన్న వారిని మంరిత మచ్చిక చేసుకుంటున్నారు. గత నాలుగైదు రోజులుగా బూత్‌స్థాయిలో ఓటరు జాబితాను పట్టుకుని ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నించారు. మిగతాది 2లో

హామీలు నెరవేరలే..!



2 లో...

- కీసరగుట్ట ఆలయానికి మొండి చెయ్యి
- నత్తడకన ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి పనులు
- అటకెక్కిన హార్టికల్చర్ హబ్ హామీ
- ప్రారంభానికి నోచుకోని చర్లపల్లి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి

సాధారణ ప్రసవాలే శ్రేయస్కరం

7లో...

- సినీనటి కాజల్ అగర్వాల్

నిత్యం ప్రజల్లో ఉండే కమ్యూనిస్టు నాయకులకు ప్రజల మద్దతు ఉండాలి

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దశరథ్‌ను గెలిపించండి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్



నవతెలంగాణ-ముషీరాబాద్

నిత్యం ప్రజల్లో ఉండే కమ్యూనిస్టు నాయకులను ప్రజల మద్దతు ఉండాలని అని సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి దశ రథ్‌ని గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా ఇందిరాపార్క్, కవాడిగూడ ప్రాంతాలలో అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ నాయకులు నిత్యం ప్రజల్లో ఉండే కమ్యూనిస్టు నాయకులను ప్రజల మద్దతు ఉండాలని,

అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- గూగుల్ రూట్ మ్యాప్ ద్వారా పోలింగ్ కేంద్రం చిరునామా
- 12 గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి తప్పనిసరి
- ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

వివరాలు 2లో



ఓటమిని అంగీకరించిన మల్లారెడ్డి

- నియోజకవర్గంలో విచ్చలవిడిగా ఓటర్లకు డబ్బు పంపిణీ
- ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం
- కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్

7లో...

జిల్లా కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్

వివరాలు 7లో

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం | నవంబర్ 28 2023 | www.navatelangana.com

కార్మిక సంక్షేమం కోరే కాంగ్రెస్‌ని గెలిపించండి

- కార్మిక వర్గానికి ఐఎన్‌టీయూసీ విజ్ఞప్తి
- రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే
- సీనియర్ ఐఎన్‌టియూసీ నేత, మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ
- కార్మికుల హక్కుల కోసం చట్టాలు తెచ్చింది కాంగ్రెస్ పార్టీయే
- ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

నవరత్న వంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించి దేశంలోని లక్షలాది మందికి ఉద్యోగావ కాశాలు కల్పించి, వారి సామాజిక భద్రత కోసం కార్మిక చట్టాలు తీసుకు వచ్చి, కార్మిక సంక్షేమం కోరే కాంగ్రెస్‌ని ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని సీనియర్ ఐఎన్‌టీయూసీ నేత, మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తిలు కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియాసమావేశంలో ఏఐసీసీ మాజీ సభ్యులు, డా.సి. యాదగిరి, ఐఎన్‌టీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గూడా ఐలయ్య గౌడ్, సీనియర్ నాయకులు సి.నాగరాజు, ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి బి.అమర్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్ని యాదవ్‌తో కలసి సర్వే సత్యనారాయణ, అంబటి కృష్ణ మూర్తిలు మాట్లాడుతూ కార్మికుల సామాజిక, ఆర్థిక దోపిడీ, అసమానతలను తొలగించడంలో పూర్తి ఉపాధి కల్పించడంలో కాంగ్రెస్ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. వేతనంతో పాటు పనికి భద్రత కల్పిస్తూ కార్మికుల జీవన ప్రమాణంలో ప్రగతిశీల మెరు గుదలను తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను మూసి వేయడంతో పాటు బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలు దేశంలో విపత్తు నిరుద్యోగాన్ని సృష్టించాయని, ఉద్యోగావకాశా లను కల్పించే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రధాని మోడీ తన కార్పొరేట్ మిత్రులకు గంపగుత్తగా అమ్ముకుంటున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో వేతనాలు పెరగడంతో పాటు ఉద్యోగ భద్రత ఉండేదని, పెన్షన్ విధానం సక్రమంగా అమలు చేసేదని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో కార్మికులకు హక్కులు, సంక్షేమం, భద్రత లేకుండా పోయిందని ఆరోపించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి, ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని కార్మిక వర్గానికి ఆయన పిలుపునిచ్చారు. అనంతరం అంబటి కృష్ణ మూర్తి మాట్లాడుతూ స్వతంత్ర్యం అనంతరం కాంగ్రెస్ పార్టీ తీసుకు వచ్చిన కార్మిక చట్టాలు దేశంలో 60 ఏళ్ల పాటు కొనసాగి కార్మికులకు సంక్షేమం, భద్రత అందించాయని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఆ చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కార్పొరేట్ అనుకూల కోడ్‌లను తీసుకు వచ్చి దేశంలోని కార్మికుల హక్కులన్నీ కాలరాసిందని దుయ్యబట్టారు ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి, హక్కులు కాపాడుకోవడానికి రాష్ట్రంలోని కార్మికవర్గమంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు చాంద్ పాషా, భాస్కర్, ప్రకాష్, ఎస్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చిన్నసాయం.. గొప్ప సంతృప్తి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఒక్కోసారి చిన్నపాటి సాయం గొప్ప సంతృప్తినిస్తుంది. సోమవారం ఉదయం హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ జేటీసీ జె.పాండురంగ నాయక్ ట్యాంక్‌బండ్ మీదుగా వెళ్తుండగా చలిలో పనిచేస్తున్న ఓ జీహెచ్ఎంసీ కార్మికురాలిని గమనించి.. ఆమెకు టీ, స్నాక్స్ కోసమని తనవంతుగా చిన్నపాటి సాయం చేశారు. మన నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులది కీలక పాత్ర. ఇలాంటివారికి అందరూ తమ వంతు సాయం చేయాలని జేటీసీ పిలుపునిచ్చారు.

ఓటర్ చూపు ఏ పార్టీ వైపు

(మొదటిపేజీ తరువాయి)

అయితే ప్రచారానికి మంగళవారం సాయంత్రం 5గంటల వరకు, పోలింగ్‌కు ఒక్కరోజు మాత్రమే సమయం ఉన్న నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు బలహీనంగా ఉన్న చోట ఒకటికి పదిసార్లు వెళ్లి ఓటర్లను పలకరిస్తున్నారు. ఎవరినీ వదలకుండా మచ్చిక చేసుకుంటున్నారు.

1677 ప్రాంతాలల్లో 4119 పోలిస్ స్టేషన్లు

ఎన్నికల ప్రక్రియ తుదిదశకు చేరుకోవడంతో అధికారులు 30న జరిగే పోలింగ్‌పై దృష్టి సారించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘనలు చోటుచేసుకోకుండా భారీ బందో బస్తుతోపాటు పోలింగ్‌కు కావాల్సిన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. నగరంలో 15 నియోజక వర్గాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీతోపాటు సీపీఐ(ఎం) తదితర పార్టీలు, స్వతంత్ర్య అభ్యర్థులు కలిసి మొత్తం 312 మంది పోటీలో ఉన్నారు. 15 నియోజక వర్గాల్లో 1677 ప్రాంతాలల్లో 4119 పోలిస్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. స్ట్రాంగ్ రూమ్స్‌కు ఈవీఎంలు తరలించారు. 4947 మంది ప్రిసైడింగ్ అధికారులు, 4947 ఏపీఓలు, 9894 పోలింగ్ అధికారులతోపాటు 810 మైక్రో అబ్జార్వర్లను రంగంలోకి దించారు. 369 మంది సెక్టార్ అధికారులను నియమించారు. మొత్తం ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు ఆరా తీస్తారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే నగరవాసులు నేరుగా సీ.విజిల్ లేదా టోల్‌ఫ్రీ 1950లోగానీ ఓటర్ హెల్ప్‌లైన్, ఈసీఐ వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు.

ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలి

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అందుకు స్వచ్ఛంద సంస్థలు విశేష కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రోస్ తెలిపారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం పన్వర్‌హాల్‌లో ఎన్జీవో, రెసిడెన్షియల్ సంస్థలతో జిల్లా ఎన్ని కల అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు, ప్రతి ఒక్కరూ ముందస్తుగా ఓటరు జాబితాలో తమ పేరును పరిశీలించుకోవాలని తెలిపారు. తమకు కేటా యించిన పోలింగ్ స్టేషన్ వివరాలు పూర్తి స్థా యిలో తెలుసు కోవాలని, ఇందుకు సంబంధించిన ఎటువంటి సందేహాలు ఉన్నా తమ పరిధిలోని బూత్ లెవల్ ఆఫీసర్‌ను కానీ, ఓటర్ హెల్ప్ లైన్, టోల్ ఫ్రీ నెంబర్ 1950 ద్వారా గాని వివరాలు ముందస్తుగా తెలుసుకోవాలన్నారు. ఓటర్లకు తమ పోలింగ్ స్టేషన్‌ల చిరునామా కోసం ప్రత్యేకంగా రూట్ మ్యాప్‌లను గూగుల్ మ్యాప్ ద్వారా తెలుసుకోవచ్చున్నారు. వీటిపై అవ గా హన కల్పించడానికి రెసిడెంట్స్ వెల్ఫేర్ అసో సియేషన్లు, ఎన్జీవోలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ ఎన్నికల్లో దివ్యాంగుల సౌకర్యం కోసం ప్రత్యే కంగా 'సాక్ష్యం' యాప్ ద్వారా విన్న వించుకోవచ్చును ఎన్ని కల సంఘం దివ్యాంగ ఓటర్లకు ప్రత్యేకం సౌకర్యం కల్పి ంచాలని అధికారులను ఆదేశించారు. వీటితో పాటు క్యూ మేనేజ్మెంట్ ద్వారా పోలింగ్ స్టేషన్‌లో ఎంత మంది ఓటర్లు వరుసలో నిల్చుంటారో అన్న సమాచారం పొందుపరుస్తా మని తెలిపారు. ఓటరు ఓటు వేయడానికి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా ఎపిక్ కార్డును తీసుకెళ్లాలని, ఒకవేళ ఎపిక్ కార్డు లేని యెడల భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన 12 గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి తీసుకు వెళ్లాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనల పై సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవో లతో కలిసి ఎన్నికల అధికారి కంట్రోల్ రూంను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి అబ్దుల్ వకీల్, ప్రాజెక్టు ఆఫీసర్ ప్రభాకర్, ఎన్జీవో ప్రతినిధి సి.ఎస్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిత్యం ప్రజల్లో ఉండే కమ్యూనిస్టు నాయకులకు ప్రజల మద్దతు వుండాలి

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలో దేశంలో అవినీతి రాజకీయ పార్టీలను ఓడించి ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టు పార్టీలను గెలిపించాలన్నారు. ముషీరాబాద్‌లో దశరథ్‌ను గెలిపించి అసెంబ్లీకి పంపాలని అప్పుడే అసెంబ్లీ పోరా డటానికి అవకాశం ఉంటుందని, సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయన్నారు. ఇప్పుడున్న నాయకులు తమ స్వార్థ ప్రయోజనాలకు తప్ప వారికి ప్రజా సమస్యలు పట్టవన్నారు. ముషీరాబాద్‌లో సమస్యల పట్ల సీపీఐ(ఎం) అను నిత్యం ప్రజల్లో ఉంటూ పోరాటం చేసిందని గుర్తు చేశారు. అటువంటి పార్టీ తరపున అభ్యర్థిగా నిలబడ్డ దశరథ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా నాయకులు విమల, విరాచారి, మహేందర్, మల్లేష్, జావేద్, శృతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా నాయకులు విమల, విరాచారి, మహేందర్, మల్లేష్, జావేద్, శృతి తదితరులు పాల్గొన్నారు

హామీలు నెరవేరలే..!

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అభివృద్ధిని మరిచింది. జిల్లాకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. హార్టికల్చర్ హబ్, ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి పనులు, చర్లపల్లి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు, కీసర గుట్ట ఆలయానికి నిధుల మంజూరు, పర్యాటక రంగం లాంటి హామీలు నీరుగారి పోతున్నాయి. ఒక్క కలెక్టరేట్ నిర్మాణం తప్పా, మిగతా హామీలన్నీ నీటి మూటలుగానే మిగిలి పోయాయి. ఎన్నికల సమయంలోనైనా హామీల అమలుకు చొరవ చూపాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

నత్తనడకన ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి పనులు

ఘట్‌కేసర్ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను 2009లో రూ.39 కోట్లతో ప్రారంభించారు.నిధుల లేమితో పనులు నత్తనడకన సాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం పరిధిలోని రైల్వేశాఖ సంగం,రాష్ట్ర ప్రభుత్వం సగంనిధులతో ఈ బ్రిడ్జిని పూర్తి చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల జాప్యం వల్ల రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ఆగిపోయాయి. పాత, పెండింగ్ బిల్లులతో కలిపి మొత్తంగా రూ.2 కోట్లు చెల్లించకపోవటం వల్లనే బ్రిడ్జి పనులు నిలిచిపోయాయి. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం పనులను మళ్లీ మొదలు పెట్టినా.. నత్తనడకన సాగుతున్నాయి.

చర్లపల్లి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులిలా..

చర్లపల్లి ఇండస్ట్రియల్ కారిడార్‌ను దృష్టిలో పెట్టుకుని సికింద్రాబాద్-కాజీపేట రైల్వే మార్గంలో చర్లపల్లి వద్ద 2018లో రూ.24 కోట్లతో ఆర్ఓబీ పనులు ప్రారంభమయ్యాయి. అందులో సగం నిధులను కేంద్రం ప్రభుత్వం విడుదల చేయగా రైల్వే శాఖ పనులను పూర్తి చేసింది. మిగతా సగం నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయగా బ్రిడ్జి పనులు పూర్తయ్యాయి. అయితే... సదరు నిర్మాణ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు రూ.9 కోట్లు చెల్లించకపోవటంతో అప్రోచ్ రోడ్ల పనులు చేపట్టకుండానే వదిలేశారు. దీంతో చర్లపల్లి ఆర్ఓబీ ప్రారంభోత్సవానికి నోచుకోవటం లేదు.

కీసర గుట్టకు మొండి చెయ్యి..

కీసరగుట్ట ఆలయ అభివృద్ధికి రూ.75 కోట్లు మంజూరు చేయాలని మూడేండ్ల కిందట ప్రభుత్వానికి చేసిన ప్రతిపాదనలు కూడా పెండింగ్‌లోనే న్నాయి. దీనికితోడు హైదరాబాద్‌కు జిల్లా దగ్గరగా ఉండటంతో జిల్లాను పర్యాటక కేంద్రంగా మారుస్తామని ఇచ్చిన హామీ సైతం అమలుకు నోచుకోలేదు.

అటకెక్కిన హార్టికల్చర్ హబ్

హైదరాబాద్ నగర శివారును హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తానన్న సీఎం హామీ నీరుగారిపోతోంది. 2020 అక్టోబర్ 29వ తేదీన మూడు చింతలపల్లి మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా నగర శివారును హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేస్తానని హామీనివ్వటంతోపాటు ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదించాలను సంబంధిత అధికారులను ఆదేశించారు. దీనిపై స్పందించిన అధికార యంత్రాంగం శివారుల్లో హార్టికల్చర్ హబ్‌ను అభివృద్ధి చేసేందుకు మూడేండ్ల వ్యవధిలో రూ.250 కోట్లు అవసరం అని ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేసింది. మూడేండ్లలో అదనంగా 30 వేల ఎకరాల్లో ఉద్యానవన (హార్టికల్చర్) పంట సాగు చేసేందుకు ప్రతిఏటా 10 వేల ఎకరాల చొప్పున దశల వారీగా హార్టికల్చర్ పంట సాగు పెంచుతామని నివేదించింది. హార్టికల్చర్ శాఖలో ప్రస్తుతం ఉన్న అధికారులు, సిబ్బందికి అదనంగా ఏడుగురు హార్టికల్చర్ అధికారులు, 10 మంది హెచ్ఈఓ పోస్టులు మంజూరు చేయాలని ప్రతిపాదనల్లో కోరారు. ప్రతిపాదనలు నివేదించి మూడేండ్లు గడిచినా ఇప్పటి వరకు ఉద్యానవన పంట సాగు పెంచేందుకు కావాల్సిన నిధులు సర్కార్ ఇవ్వలేదు. హార్టికల్చర్ శాఖలో అదనపు పోస్టుల మంజూరీ అటుంచితే ఖాళీ పోస్టులను కూడా భర్తీ చేయలేదు.

జిల్లా అభివృద్ధికి నిధులేవి

నగరశివారు ప్రాంతంగాఉన్న మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాను హైదరాబాద్ నగరానికి సమాంతరంగా అభివద్ధి చేసేందుకు కావాల్సిన నిధులు ఇవ్వటంతోపాటు పర్యాటక రంగంగా అభివద్ధి చేయటానికి ఉన్న అవకాశాల మేరకు జిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధిపరిచేందుకు చర్యల, ఇప్పటికైనా నగర శివారు జిల్లా సమస్యలపై స్పందించి తగిన నిధుల విడుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ఉద్యమ నేత బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, అడ్డగుట్ట వ్యవస్థపకులు ఎస్. యాదగిరి సోమవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అవలంభిస్తున్న విధానాలు నచ్చక స్థానిక ఎమ్మెల్యే పద్మారావు కుటుంబపాలన వ్యతిరేకిస్తూ కాంగ్రెస్‌లో చేరానన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలు, విద్యార్థులు, ఉద్యమకారులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు విసికిపోయారని బీఆర్ఎస్‌ని ఓడించాలని కాంగ్రెస్ పార్టీలో చేరానని యాదగిరి పేర్కొన్నారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలు పేదవాళ్ల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. యాదగిరితో పాటుగా పలువురు వివిధ



పార్టీల నేతలు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీ అరుణ, సున్నిత, లలిత, స్వరూప, లక్ష్మి సంతోషము సాలమ్మ సుచరిత, చిన్న యాదగిరి, రాజయ్య తో పాటు పలువురు స్థానికులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా



- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ- బేగంపేట్/జూబ్లీహిల్స్

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం రాత్రి అమీర్ పేట డివిజన్ లోని గంగుబాయ్ బస్తీ, బుద్ధనగర్, అంకమ్మ బస్తీ, హై ఎలైట్ వెల్ఫేర్ అసోసియేషన్, ఈడెన్ అపార్టుమెంట్‌లలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధిని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేశామని చెప్పారు. రాష్ట్రం వచ్చిన తర్వాతనే ప్రభుత్వం పై ఓవర్ ల నిర్మాణం, పార్క్ లు, ఫుట్ పాత్‌ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. కారు గుర్తుపై ఓటేసి మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు హన్మంతరావు, బస్తీ అధ్యక్షులు గొలుసు సత్యనారాయణ, బాబూ రావు, సంపత్, యాదగిరి, హై లైట్ ప్రతినిధులు పీయూష్ ప్రేమ్ గుప్త,అనురాధ, మోహిని, రమణ, యోగేష్, ఉత్తమ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

గురునానక్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి తలసాని

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

గురునానక్ జయంతి సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, సోమవారం అమీర్ పేట లోని గురుద్వార్‌ను దర్శించుకున్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గురుద్వార్ నిర్వహకులు మంత్రిని సన్మానించారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఆనం జీత్ కౌర్, సురేందర్ సింగ్, సుమిత్ తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్‌తోనే గీతా కార్మికుల సంక్షేమం

మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్

నవతెలంగాణ-బంజారా హిల్స్

55 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గీత కార్మికులను పొట్ట కొట్టిందని కల్లు దుకాణాలను మూసివేసిందని, తద్వారా ఉపాధి కోల్పోయి 46 మంది గీత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నారు. ఈ మేరకు సోమవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జై గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వట్టికూటి రామగౌడ్ తో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ ఇటీవలే అధికారంలోకి వచ్చిన కర్ణాటకలో కల్లు పై నిషేధం విధించిందని, గతంలో అధికారంలో ఉన్నప్పుడు 765 జిఒ ద్వారా ఇబ్బందులు పెట్టారనీ ఆరోపించారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ట్యాంక్ బండ్ పై పెట్టాలని, ఆయన జయంతి అధికారికంగా చేయాలని కాంగ్రెస్‌కు విజ్ఞప్తి చేస్తే పట్టించుకోలేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక 400 కోట్లతో తాటి వనాల అభివృద్ధి చేశారని, 500 కోట్లతో 5 ఎకరాల భూవిని కేటాయించారన్నారు. గౌడ సోదరులకు వైన్స్‌లలో రిజర్వేషన్లు కేటాయించిందని



బీఆర్ఎస్ ప్రభుత్వమేనని రైతు భీమా మాదిరిగానే కల్లు గీత కార్మికులకు భీమా కల్పించారని, గౌడ సోదరులు అందరు బీఆర్ఎస్‌కు అండగా మద్దతు నిచ్చి ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కి ఓటేయ్యాలని, ప్రొఫెసర్ భీమా నాయక్ ఆధ్వర్యంలో చిన్న చెట్లను అభివృద్ధి చేస్తున్నారని, తాటి వనాల అభివృద్ధి, సొసైటీల కు చెట్ల కేటాయింపు బీఆర్ఎస్ కెసిఆర్ పాలనలో జరిగాయనీ తెలిపారు. ఈ కార్యక్ర మంలో గౌడ సంఘం నాయకులు మధు సూదన్, గూడ రవీందర్, శంకర్,వెంకట రమణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లంగ్ క్యాన్సర్ చికిత్సలో నిమ్స్ ముందజ

- నిమ్స్ రోగులకు అధునాతన సేవలు
- హాస్పిటల్ డైరెక్టర్ నగరి బీరప్ప



నవతెలంగాణ-సిటీబ్యూరో

లంగ్ క్యాన్సర్ (ఊపిరితిత్తి క్యాన్సర్) వస్తే చాలా మంది ప్రాణాల మీద ఆశలు వదులుకుంటారు. కానీ పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలతో ఎక్కువ కాలం జీవిస్తున్నట్టు ఆస్పత్రి డైరెక్టర్ నగరి బీరప్ప చెప్పారు. లంగ్ క్యాన్సర్ అవగాహన నెల (నవబంబర్) సందర్భంగా సోమవారం అత్యవసర విభాగం అడిటోరియంలో మెడికల్ ఆంకాలజీ విభాగం ఆధ్వర్యంలో లంగ్ క్యాన్సర్-కాలేడోస్కోప్-2023 పేరుతో నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి డైరెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి 100 మంది ఊపిరితిత్తి క్యాన్సర్ బాధితుల్లో 20 మంది వరకు ఎక్కువ కాలం జీవించేలా నిమ్స్‌లో సేవలదిస్తున్నామని, ఇది బయట ఆస్పత్రల కంటే ఎక్కువ శాతం ఉందన్నారు. క్యాన్సర్ ఊపిరితిత్తులకే పరిమితమైనప్పుడు గుర్తించి, వెంటనే చికిత్స ప్రారంభిస్తే సగానికి పైగా మందిని ఎక్కువ కాలం జీవించేలా చేయొచ్చని తెలిపారు. అయితే ఇది కేవలం 16శాతం మందిలోనే తొలిదశలో బయటపడుతుందని, అదీ ఇతరత్రా జబ్బులకు చేసే పరీక్షల్లో యాదచ్ఛికంగానే ఉంటుందన్నారు. ఊపిరితిత్తి క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండటం, లక్షణాలు, నివారణ మార్గాలను తెలుసుకుని ఉండటం ద్వారా అలాంటి లక్షణాలు వస్తే గుర్తించి వెంటనే చికిత్స తీసుకోవచ్చని తెలిపారు. ఆస్పత్రి ఆధ్వర్యంలో ప్రతి ఏటా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. లంగ్ క్యాన్సర్ నివారణ చర్యలపై క్విజ్ నిర్వహించారు. గెలుపొందిన వారికి డైరెక్టర్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆంకాలజీ విభాగాధిపతి సదాశివుడు, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతివీర్, ప్రొఫెసర్లు సాయిబాబు, ఉషారాణి, పరంజ్యోతి, యువ వైద్యులు పాల్గొన్నారు.

6 గ్యారెంటీల అమలుకు ప్రమాణం..

- కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్



నవ తెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను నియోజకవర్గంలో అమలు చేయిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ సోమవారం సీతాఫల్ మండీలోని నామాలగుండు శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయంలో దైవ సాక్షిగా ప్రమాణం చేశారు. వీటిని అమలు పరిచే క్రమంలో ఎలాంటి కమిషన్‌లు తీసుకోకుండా అర్హులందరికీ వర్తింపజేస్తానని ఆలయంలో తెలిపారు. గతంలో ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారు ఒక్కసారైనా దేవుడి మీద ప్రమాణం చేశారా..? నియోజక వర్గ ప్రజలు ఆలోచన చేయాలని, అవినీతి లేకుండా పథకాలను పారదర్శకంగా అందరికి అందిస్తాను. దేవుడి గుడిలో ప్రమాణం చేసే దమ్ము దానికి కట్టుబడి ఉండే ధైర్యం ఒక్క ఆదం కుటుంబానికి ఉందన్నారు. నా ప్రమాణాన్ని గుర్తించి చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కొండల్ కృష్ణ వెంకటేశ్వర్ రావు,మహమ్మద్ షకీల్ ఖాన్, వహిద్, అభిషేక్, అనిల్, వెంకట్ రెడ్డి, రవి, రవి శంకర్ పాల్గొన్నారు.

జోరుగా ఆదంకు మద్దతుగా ప్రచారం

నవ తెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్‌కు మద్దతుగా సోమవారం సికింద్రాబాద్‌లోని ఐదు డివిజన్స్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాదయాత్ర నిర్వహించారు. మెట్టుగూడ డివిజన్ అధ్యక్షుడు రవి చంద్రకుమార్ ఆధ్వర్యంలో కేశవ్ నగర్ కాలనీ, అలుగడ్డ బాయి, కింది బస్తీ, యూత్ వింగ్ గల్లీ, మోడీస్ కాంపౌండ్ , బొందల గడ్డ, కొత్త బస్తీ, ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. సీతాఫల్ మండి డివిజన్ పరిధిలో మేడి బావి, బీదల బస్తి, టిఆర్టీ క్వార్టర్స్, ఇంద్రనగర్ మాజీ కార్పొరేటర్ ఆదం విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పాదయాత్ర నిర్వహించారు. బౌద్ధనగర్ సంజీవ్ పురం కార్నర్ మీటింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్, మాజీ కార్పొరేటర్ ఆదం ఉమాదేవిలు పాల్గొన్నారు. అడ్డగుట్ట ఎ, బి సెక్షన్ లాలో అదం సంజయ్ కుమార్ కాంగ్రెస్ నేతలతో కలిసి పాదయాత్ర నిర్వ హించారు. ఈ సందర్భంగా ఇంటికి ఇంటికి తిరుగుతూ 6 గ్యారెంటీ పై స్థానికులు, ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. ఈకార్యక్రమంలో మహమ్మద్ షకీల్, కొండల్ కృష్ణ వెంకటేశ్వర, సీతాఫల్ మండి డివిజన్ అధ్యక్షుడు బండి అభిషేక్, మెట్టుగూడా డివిజన్ అధ్యక్షుడు రవిచంద్ర కుమార్, జయరాజ్, వహిద్,రవికాంత్,అనిల్, శంకర్,గంటరాజ్,రవి శంకర్, బెన, పవన్, జామ అనిల్, కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



గువ్వల బాలరాజును ఓడించండి



నవ తెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రజా నాయకుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను గెలిపించండి.. అచ్చంపేట బీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు ఓడించాలని రీసెర్చ్ స్కాలర్ ఇన్ పొలిటికల్ సైన్స్ నెల్లిసత్య ఓయూ సోషియాలజీ విద్యార్థి దొడ్ల శివారెడ్డి అన్నారు. అచ్చంపేట ప్రాంత ఓయూ విద్యార్థులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను గెలిపించి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గువ్వల బాలరాజు ఓడించాలని సోమవారం ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అన్నారు. నెల్లిసత్య, శివారెడ్డి మాట్లాడుతూ అచ్చంపేటలో ప్రజాస్వామ్య పాలన జరగాలన్న శాంతిభద్రతలు సక్రమంగా నడవాలన్నా అన్ని వర్గాల అభివృద్ధి జరగాలన్న అది కేవలం కాంగ్రెస్ అభ్యర్థి చిక్కుడు వంశీకృష్ణ ద్వారానే సాధ్యమని తెలిపారు. కాబట్టి రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో అచ్చంపేట నియోజకవర్గం ప్రజలందరూ కాంగ్రెస్ అభ్యర్థి ప్రజా నాయకుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ను గెలిపించి బిఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు ఓడించాలని పిలుపునిచ్చారు. అచ్చంపేట అభివృద్ధి జరగాలంటే డాక్టర్ వంశీకృష్ణ అన్న ఎమ్మెల్యేగా గెలవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ప్రాంతానికి చెందిన ఓయూ విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
మంగళవారం | నవంబర్ 28, 2023 | www.navatelangana.com

ఎన్నికల ఫిర్యాదులపై ప్రత్యేక కంట్రోల్ రూమ్

- చార్మినార్ రిటర్నింగ్ అధికారి టీ. వెంకన్న



నవతెలంగాణ - ధూల్‌పేట్

రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకొని చార్మినార్ శాసనసభ నియోజకవర్గం-66 పరిధిలోని ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించేందుకు డీఆర్‌సీ కేంద్రంలో రౌండ్ ది క్లాక్ ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని సోమవారం నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ. వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంట్రోల్ రూమ్‌లో మూడు షిఫ్టులో సిబ్బందిని ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని ఎన్నికలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. - మొదటి షిఫ్ట్‌లో యాదయ్య ఫోన్:(9000333685) ఇలియాస్ ఫోన్:(9704758372), - రెండో షిఫ్ట్‌లో మన్సూర్ అహ్మద్ ఫోన్:(9704990970), మహమ్మద్ అబ్దుల్ ముఖీత్ ఫోన్:(9989259203), - మూడో షిఫ్ట్‌లో నరేందర్ ఫోన్:(9394023024) ఆదర్శ్ ఫోన్:(8187871849)లను సంప్రదించాలన్నారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో

క్రైస్తవుల ఓట్లు మాగంటి గోపీనాథ్‌కే



క్రైస్తవుల సంఘం సభ్యులు

నవతెలంగాణ - జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనా థ్ ఆఫీసులో, జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి క్రిస్టియన్ మైనార్టీ పాస్టర్లు అందరూ మాగంటి గోపీనాథ్‌ను కలిశారు. వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని ప్రార్థన చేశారు. మాగంటి గోపీనాథ్ ప్రతి సంవత్సరం 9 డిసెంబర్ 10 వేల మంది క్రిస్టియన్ మైనారిటీ ప్రజలుతో నిర్వహించే మినీ క్రిస్మస్ వేడుకలు చాలా అద్భుతం అని తెలిపారు. ఈ సంవత్సరం కూడా ఆ యేసు నాథుని దీవేనలతో భారీ మెజార్టీతో గెలిచి డిసెంబర్ 9న మినీ క్రిస్మస్ వేడుకలు గనంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమం లో బిషప్, విద్యాసాగర్, పాస్టర్ యేసురాజు, జోగర్ నాగేశ్వర్ రావు, హర్షినాథ్, ఆండ్రోపాల్, శిరోమణి, స్టీఫెన్, సురేష్, రాకేష్, శ్రీనివాస్, కపూర్ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి మద్యం దుకాణాలు బంద్



నవతెలంగాణ-చైతన్యపురి

ఈ నెల 30న తెలంగాణలో ఎన్నికల నేపథ్యంలో ఈనెల 28 నుంచి 30వ తారీఖు వరకు మద్యం దుకాణాలు తెరిచి ఉంచితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సరూర్‌నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఐదు గంటల నుంచి 30వ తారీకు సాయంత్రం ఐదు గంటల వరకు వైన్ షాపులు, బార్ల మూసి వేయాలని యజమానులకు సూచించారు. ప్రతి అధికారి ఎన్నికల సంఘం ఆదేశాలకు లోబడి పని చేయాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ధిక్కరిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

Format C-1

Declaration about criminal cases: (As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Drs. Vs. Union of India & Anr.)

NAME : GODDATI VENKATESH
ADDRESS : F6, KARMAN GHAT, SAROOR NAGAR, RR DIST
NAME OF PARTY: INDEPENDENT
NAME OF ELECTION: LEGISLATIVE ASSEMBLY OF TELANGANA
NAME OF CONSTITUENCY: 049-LB NAGAR
PENDING CRIMINAL CASES
NAME OF THE COURT : JCJ CHOUTUPPAL, FIRST CLASSMAGISTRATE-CHOUTUPPAL
CASE NO. CCNO.944/2021, DVC N0.1/2023
SECTIONS 498(A) IPC, U/S 12,18,19,20,22,23

IN THE COURT OF III SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: SECUNDERABAD
O.S. No. 110 of 2022

Between:
RASILA N.PATEL .....PLAINTIFF
AND
JABEENUNISSA BEGUM & 7 others .....DEFENDANT

To,
1.Jabeenunnisa begum, wife of Mohd. Zaheeruddin, R/o.6-1-29/2, sukhamani Apartments, Lakdikapul Hyderabad. .....Defendant No.1
2.Mohd. Sadiq, son of Shaik Ahmed, R/o. Ahmed Manzil, Prenderghast Road, Secunderabad - 500003. .....Defendant no.4
3.Najmunnisa Begum, daughter of late. Shaik Ahmed, R/o. Ahmed Manzil, Prenderghast Road, Secunderabad-500003 .....Defendant no.5
4.Faisunnisa Begum, daughter of late. Shaik Ahmed, R/o. Ahmed Manzil, Prenderghast Road, Secunderabad-500003 .....Defendant no.6
5.Zaibunnisa Begum, wife of Syed. Abdul Jabbar, R/o.H.No.23-1-693 /3, Moghalpura, Hyderabad. .....Defendant no.7

Please take notice that the Plaintiff has filed the above suit for the relief of the specific performance vide agreement dated **19.10.1991** against you before the said court. The said matter is posted for your appearance on **07.12.2023 at 10.30 a.m.** either in person or through a duly appointed Advocate before the Hon'ble 3rd Senior Civil Judge, City Civil Court at Secunderabad. Failing to do so matter would be preceded ex-parte.

(By the order of Hon'ble III Senior Civil Judge) (City Civil Court at Secunderabad)

IMRAN MAHMOOD
ADVOCATE
MAHMOOD & CO. ADVOCATES
#1-7-347 to 349, II Floor, Suite 'A', Mahmood Complex, Parklane, Secunderabad-03

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: YENUGU SUDARSAN REDDY
S/o. Late SATTI REDDY, Aged about 46years,
H.No.2-16, Aushapur Village, Ghatkesar Mandal,
Medchal-Malkajgiri District, PIN-501301
Name of political party: BHARATIYA JANATA PARTY (BJP)
Name of Election: LEGISLATIVE ASSEMBLY. TELANGANA
*Name of Constituency: MEDCHAL ASSEMBLY (43)

I YENUGU SUDARSAN REDDY, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl.No.	(A) Pending criminal cases		
	Name of Court	Case No. and status of case	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	V ADDL M.M. Medchal- malkajgiri AT L.B. Nagar	C.C.No.176/2017 Pending/Trial	447,427,379 IPC Trespass, Mischief Thift
2.	V ADDL M.M. Medchal- malkajgiri AT L.B.Nagar	Crime.No.639/2023 Pending/for filing Charge Sheet	452,427,504,506 r/w 34 IPC House trespass Mischief Criminal intimidation
3.	V ADDL M.M. Medchal- malkajgiri AT L.B.Nagar	C.C No.4719/2020 Pending/Notice	211 of AAE ACT, 171E OF IPC Bribery
4.	V ADDL M.M. Medchal- malkajgiri AT L.B.Nagar	C.C No.4031/2022 Pending/Notice	147,149,290,341,504 IPC Rioting V.liability Pubile nuisance.
5.	Hon,ble SC/ST COURT R.R.Dist. AT L.B.Nagar	S.C No.38/2019 Pending/Schudule	368,384,R/W.34IPC. 3(1),r,s,3,(2)(ua) of sc/ct act Kidnap Extortion, sc/st act
6.	Hon,ble SC/ST COURT R.R.Dist. AT L.B.Nagar	S.C No.223/2021 Pending/ Examination	188,506, 3(1),r,s,3,(2) ua) of sc/ct act Criminal Intimidation sc/st act

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of the Court & Date(s) of order(s)	Description of the offence(s) & Punishment imposed
	Nil	Nil

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
మంగళవారం | నవంబర్ 28, 2023 | www.navatelangana.com

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి : మన్నె రాజు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 130 సుభాష్ నగర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా సూరారం కాలనీ, రాజీవ్ గృహకల్ప, తెలుగు తల్లి నగరలలో కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ వివేకానంద్ గెలుపు కోసం ప్రతి గల్లీ, ప్రతి బస్తీలలో ఇంటింటికి తిరుగుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికలలో ఓటర్లు మూడో నెంబర్ పై ఓటు వేసి ముచ్చటగా మూడోసారి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం కె.పి వివేకానందకు అందించాలని మేడ్చల్ జిల్లా డీ.ఎఫ్.సీ.ఎస్ చైర్మెన్ మన్నె రాజు ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో తెలంగాణ అభివృద్ధి నోచుకోలేదని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, బీఆర్ఎస్ కార్యకర్తలు కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.

గాంధీకి శెట్టి బలిజ సోదరుల సంపూర్ణ మద్దతు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరేక పూడి గాంధీని వివేకానంద నగర్‌లోని శెట్టి బలిజ సోదరులు ఆయన నివాసంలో కలిసి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది అక్టోబరు 26 వ తేదీన ఆల్విన్ కాలనీలో శెట్టి బలిజ సోదరుల సమావేశంలో ఆల్విన్ కాలని సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి శెట్టి కృష్ణారావు ఆధ్వర్యంలో, మాదాపూర్ డివిజన్ వార్డ్ మెంబర్ పితాని లక్ష్మి శ్రీనివాస్, దొంగ శ్రీనివాస్ వైఎఫ్‌సిఎఈసి మెంబర్,చెల్లుబోయిన కొండల రావుతో కలిసి ఇచ్చిన వినతి పత్రం పై స్పందిచారు. శెట్టి బలిజ కులానికి తగినంత స్థలం ఇచ్చి ,కళ్యాణ మండపానికి ఆర్థిక సహాయం అందజేస్తామని శెట్టి బలిజ పెద్దల సమక్షంలో హామీ ఇచ్చారు. కాబట్టి ఈ ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు అరేకేపూడి గాంధీకి తెలియజేస్తూ మరో సారి బారి మెజార్టీతో గెలిపించుకావాలని కోరారు. ఈ సమావేశానికి నగరం నలు మూలల నుండి శెట్టి బలిజ సంఘాల పెద్దలు, సోదరులు హాజరై ఈ కార్య క్రమాన్ని జయ ప్రదం చేసి నందుకు ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

పదేండ్లలో బీఆర్ఎస్ ప్రజలకు చేసింది శూన్యం



- **ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

గడిచిన పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యమని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ అన్నారు. సోమవారం బాలానగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కూకట్‌పల్లికి చెందిన కాపు సంఘం నాయకులు అందే శ్రీరామ్ మూర్తి కాపు సంఘం తరపున పూర్తి మద్దతు తెలియజేస్తున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారని వారి అండదండలతో కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లిలో జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరచడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ 80 నుండి 90 సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ప్రజల అండదండలతో కూకట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందన్నారు. కూకట్‌పల్లిలో కాంగ్రెస్ గెలిస్తే 6 గ్యారంటీలను అమలుపరిచేందుకు శాయ శక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ కోఆర్డినేటర్ నేటి శ్యాంసుందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలి బాలాజీ, అందే శ్రీరామ్ మూర్తి, ఏం.లక్ష్మయ్య, కట్ట.శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఉస్మానియా యూనివర్సిటీ లైబ్రరీలో సోమవారం విద్యార్థి నిరుద్యోగుల ఎన్ఎస్‌యుఐ జాతీయ ఇన్‌చార్జీ కన్నయ్య కుమార్ ముఖాముఖీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో వారు ఎదుర్కొంటున్న సమస్యలు నిరుద్యోగ సమస్య, ఉద్యోగ నియమకాల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకటన్న, హైదరాబాద్ అధ్యక్షులు అభిజిత్ యాదవ్,మేడ శ్రీను, వంశీ రెడ్డి, వికాస్, క్రాంతి, మణికంఠ గౌడ్, పాల్గొన్నారు.

నవ తెలంగాణ-ఓయూ

కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలు నమ్మకండి



- **కారు గుర్తు కే ఓటు వేయండి**
- **మర్రి మమతా రాజశేఖర్ రెడ్డి**

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బీజేపీ, కాంగ్రెస్ మాయమాటలు నమ్మకండి...కారు గుర్తు కే ఓటు వేయండి అని మర్రి మమతా రాజశేఖర్ రెడ్డి కోరారు. సోమవారం ఆమె, సఫిల్ గూడ, నేరేడ్ మెట్, చంద్రగిరి కాలనీ లలోని వేద పాఠశాలను సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆమె, వేద పండి తులను కలిసి, వారి ఆశీ స్సులు తీసుకున్నారు. అనంతరం ఆమె, మౌలాలి 138 డివిజన్ కృష్ణానగర్‌లో మహిళలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక మహిళలు కాలనీలో ఉన్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకుని వెళ్లి, పరిష్కరించాలని కోరారు. వెంటనే స్పందించిన మమత రాజశేఖర్ రెడ్డి మాటా డుతూ...బీఆర్ఎస్ గెలిపించండి, మీ కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కారు గుర్తు కు ఓటు ,మీ కాలనీల అభివృద్ధికి చోటు అన్నారు. ఈ ఎన్నికలలో మల్కాజిగిరి నియోజక వర్గంలో బీఆర్ ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించుకోండి, మీ సమస్యలను ఆయన ఖచ్చితంగా పరిష్కరిస్తా డని ఆమె తెలిపారు. బీఆర్ ఎస్ గెలిచిన ఆరు నెలల్లో మీ సమస్యలను పరిష్కరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫహీమ్, మురళి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి : కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బీర్ఎస్ పార్టీ గెలుపుకు దోహదపడతాయని మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ సొసైటీలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నేత రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి మర్రితో పాటు ఎంబీసీ కార్పొరేషన్ చైర్మెన్ నందికంటి శ్రీధర్, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్, మల్కాజిగిరి సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జి ఆర్.జితేందర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ మల్కాజిగిరిలో దీర్ఘకాలిక సమస్యలతో పాటు ఆర్‌యుబీ మౌలాలి కమాన్ ముంపు నివారణ ప్రతి కాలనీలో మౌలిక వసతులు మంచినీటి సమస్య పరిష్కరించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని అన్నారు. రానున్న ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతపురం సుమారు 500 మంది మర్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.



మల్కాజిగిరి: మల్కాజిగిరి నియోజకవర్గంలో కాలనీ సంక్షేమాల అభివృద్ధి భారతీయ రాష్ట్ర సమితితోనే సాధ్యమని మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మధుసూదన నగర్ కమిటీ హాల్లో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి మర్రి స్థానిక కార్పొరేటర్ మహిళా సునీత రాము యాదవ్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గంలో ఉన్న అన్ని కాలనీలా అభివృద్ధి భారతీయ రాష్ట్ర సమితి ప్రభుత్వ హాయంలోనే జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, మహిళా నాయకురాలు స్వప్న, మహిళా అధ్యక్షురాలు కోల లీల, మాజీ వార్డు కమిటీ సభ్యులు మేకల లక్ష్మణ్ యాదవ్, సతీష్, సాయి రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి: బీఆర్ఎస్ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజక వర్గ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సోమవారం లాల గూడలో రైల్వే ఉద్యోగులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ నాయకత్వంలో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ఇతర రాష్ట్రలకు ఆదర్శంగా నిలిచింది అని తెలిపారు. అదే విధంగా కేసీఆర్‌ను మూడవ సారి ముఖ్య మంత్రిగా చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



నేరేడ్‌మెట్: ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం ఆమె 134 అల్వాల్ డివిజన్ ఆదర్శనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తించి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. సీఎం కేసీఆర్, మల్కాజిగిరి నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యప్రకాష్ రెడ్డి, రాజు, నిర్మల రెడ్డి, శ్రీనివాస్‌తోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



నేరేడ్‌మెట్: అల్వాల్ డివిజన్ పరిధిలోని రాజీవ్ వీకర్ సెక్షన్‌లో సోమవారం కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె ఇంటి ఇంటికి తిరుగుతూ కారు గుర్తు కు ఓటు వేసి, బిఆర్ఎస్ మల్కాజిగిరి నియోజకవర్గం అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి ని గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయ కులు శ్రీనివాస్ డోలి, సుదీర్, ప్రేమ్ కుమార్, నిర్మల రెడ్డి, కృష్ణవేణి, సింధు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
మంగళవారం | నవంబర్ 28, 2023 | www.navatelangana.com

నెక్ట్స్ లెవల్ థ్రిల్లింగ్ అడ్వర్టైజింగ్ క్యాంపెయిన్ ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆటోమొబైల్స్ పూర్తి సింథటిక్ ప్రీమియం ఇంజిన్ ఆయిల్‌లో అగ్రగామి అయిన మోటుల్, ద్విచక్ర వాహనాల కోసం మోటుల్ పూర్తి సింథటిక్, ప్రీమియం ఇంజిన్ ఆయిల్ చుట్టూ కేంద్రీకతమై నెక్ట్స్ లెవల్ థ్రిల్ అనే కొత్త అడ్వర్టైజింగ్ ప్రచారాన్ని ప్రారంభించింది. మోతుల్ ఇండియా, దక్షిణాసియా మార్కెటింగ్ అండ్ బిజినెస్ డెవలప్మెంట్ డైరెక్టర్ ప్రీతమ్ గోస్వామి మాట్లాడుతూ "మోతుల్ వద్ద, రైడర్లు వైవిధ్యమైన, ప్రత్యేకమైన వారని మేం అర్థం చేసుకున్నాం. ప్రతి ఒక్కరూ వారి స్వంత రకమైన సాహసాన్ని కోరుకుంటారు. 'నెక్ట్స్ లెవల్ థ్రిల్' రైడింగ్ పట్ల అచంచలమైన అభిరుచికి, బైక్ కు శక్తినివ్వడంలో మోటుల్ ఇంజిన్ ఆయిల్ నైపుణ్యానికి మధ్య కనెక్టింగ్ లింక్. సాంకేతిక నైపుణ్యం, ప్రీమియం నాణ్యత హామీ పట్ల నిబద్ధత కారణంగా మోతుల్ ఇండియా రైడింగ్ కమ్యూనిటీలో గొప్ప ప్రాముఖ్యతను కలిగి ఉంది" అని తెలిపారు.

అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి



- ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలి
- భారత ఎన్నికల సంఘం స్పెషల్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ బి.ఆర్. బాలకృష్ణణ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల సంఘం స్పెషల్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ బి.ఆర్. బాలక్రిష్ణణ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో 5 నియోజకవర్గాల్లో చేపట్టిన ఎన్నికల ఎర్పాట్లపై జిల్లాకు వచ్చిన ప్రత్యేక జిల్లా వ్యయ పరిశీలకులు ప్రేమ్ ప్రకాశ్ మీనా, బాలా సాహెబ్ బాపూరావు, రాచకొండ అదనపు పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, డీసీపీలు శబరీష్, జానకి, ఎంసీసీ, ఎంసీఎంసీ, జీఎస్‌టీ, ఇన్‌కం ట్యాక్స్, వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖ, ఎల్‌డీఎం, వ్యయ పరిశీలన నోడల్ అధికారి, సహాయ వ్యయ పరిశీలకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో 5 నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రాష్ట్ర పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మోడకల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) ఎన్నికల్లో అక్రమంగా నగదు పంపిణీ, మద్యం, డ్రగ్స్ వంటి చట్టవిరుద్ధమైన కార్యక్రమాలు జరగకుండా ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ బందాలు ఇప్పటి వరకు చేసిన కేసులు, పనుల పూర్తి వివరాలను తెలియజేశారు. సీ-విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 381 ఫిర్యాదులు రాగా వాటి సమస్యలను పరిష్కరించినట్టు అధికారులు సమావేశంలో వివరించారు. కంట్రోల్ రూంకు వచ్చే ఫిర్యాదులు, చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ఎన్నికల్లో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్టు తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలు డీఏవీపీ, డీఐపిఆర్ రేట్లు, ఎన్నికల ప్రకటనలు, సోషల్ మీడియా, ఫేక్ న్యూస్, పెయిడ్ న్యూస్ వివరాలను తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో జరిగే ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ప్రత్యేక దష్టి సారించాలని, సోషల్ మీడియా సెల్ యాక్టివ్‌గా పని చేస్తుందని తెలిపారు. స్పెషల్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ బి.ఆర్. బాలక్రిష్ణణ్ మాట్లాడుతూ అన్ని రకాల నగదు, మద్యం, బహుమతులపై ప్రత్యేక నిఘా పెంచాలన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థుల బ్యాంకు ఖాతాలను పరిశీలించి అవసరమైన తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనుమానిత బ్యాంక్ లావాదేవీలు, రూ.లక్ష దాటిన ట్రాన్సాక్షన్స్‌ను పరిశీలించాలని తెలిపారు. బ్యాంకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్టేట్ జీఎస్టీ, సెంట్రల్ జీఎస్టీ అధికారులు గోదాములను తనిఖీ చేయాలన్నారు. ప్రలోభపరిచే ఎలాంటి వస్తువులనైనా, బహుమతుల పట్ల క్షేత్రస్థాయిలో గట్టి నిఘా ఉంచాలన్నారు. మరో మూడు రోజుల్లో పోలింగ్ ఉన్నందున అన్ని రకాల టీంలు క్షేత్రస్థాయిలో గట్టి నిఘా పెంచాలని తెలిపారు. అసిస్టెంట్ ఎక్సెండీచర్ అబ్జర్వర్స్ రెండు రోజులు క్షేత్రస్థాయిలో టీంల పనితీరును పర్యవేక్షించాలని తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం రోజువారి వివరాలు వ్యయ పట్టికలు, సీజింగ్ చేసిన వివరాలు, ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్మేంట్, ఆదాయపు పన్ను శాఖ, బ్యాంకింగ్ రోజువారి లావాదేవీలు, అనుమానిత చెల్లింపు వార్తలు, సోషల్ మీడియా వాట్సప్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ లను నిత్యం గమనిస్తూ వ్యయ వివరాలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా వారు జిల్లా ఎన్నికల పరిశీలకులకు, జిల్లా ఎన్నికల అధికారులకు పలు సూచనలు, ఆదేశాలను జారీ చేశారు. జిల్లాలో చేపట్టిన ఎన్నికల ఏర్పాట్ల గురించి జిల్లా ఎన్నికల అధికారి, అదనపు పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, డీసీపీ, శబరీష్, పీపీటీ ద్వారా అబ్జర్వర్లకు వివరించారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలి

అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వివిధ రాజకీయ పార్టీలు తాము చేస్తున్న బహిరంగ సభలు, ఎస్ఎంఎస్, ప్రచారాలను ఎన్నికల నిబంధనల ప్రకారం 48 గంటల వ్యవధిలో భాగంగా ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5 గంటలకు ముగించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం 72 గంటల వ్యవధిలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై పూర్తి స్థాయిలో నిఘా నిర్వహించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను ఉల్లంఘిస్తే భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయం



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సీనియర్ నాయకులు, కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి అధ్యక్షులు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో చుట్టుపక్కన ప్రాంతాలలో భారీ ఎత్తున రోడ్ షో చేశారు. ఈ రోడ్ షోలో యువకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, టీడీపీ సభ్యులు సోదరులు భారీ సంఖ్యలో జనసముద్రంలో పాల్గొన్నారు. యువకులు ఉత్సాహం, కార్యకర్తల్లో పట్టుదల, కాంగ్రెస్ పార్టీ అభిమానుల గుండెల్లో ప్రేమ చూస్తుంటే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మన కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలవబోతుందని తెలుస్తుంది. ఈ రోడ్ షో దారిలో మన నియోజకవర్గ ప్రజలందరూ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి పూల వర్షం కురిపిస్తూ,హారతులు పడుతూ, పటాకీలు పేలుస్తూ సందడి చేస్తూ ఆహ్వానం పలికారు. రోడ్ షో జరిగే ప్రతి ప్రాంతం ఒక పండగ వాతావరణంతో నిండిపోయింది. రాష్ట్రమంతా కాంగ్రెస్ పార్టీ పండుగ వాతావరణం నెలకొందని కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూలకంటి లక్ష్మారెడ్డి, అబ్బూరి సాయి, ఇంద్ర, మధుసూదన్ రెడ్డి శ్రీశైలం యాదవ్, క్రాంతి మహేష్ సందిరెడ్డి, మురళీకృష్ణ మొక్కపాటి సైన్యం భారీ సంఖ్యలో పాల్గొని ఈ భారీ రోడ్ షో ని విజయవంతం చేశారు.

బీఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ రావాలి



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131- కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్, ఇంద్ర సింగ్ నగర్, వాణి నగర్, ఎల్లమ్మ టెంపుల్ రోడ్డు, కాకతీయ నగర్, మల్లికార్జున నగర్, అంబేద్కర్ నగర్, చెరుకుపల్లి కాలనీ, రామకృష్ణ నగర్, సంజీవయ్య నగర్, వాజ్ పేయ్ నగర్, దత్తాత్రేయ నగర్‌లలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ మన సంక్షేమం-మన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఎక్కడో ఢిల్లీలో ఉండి పనిచేసే నాయకులు కాదు మన తోటి, మన మధ్య ఉండే నాయకులు కావాలన్నారు. అందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఓటర్లంతా మూడవ నెంబర్ పై ఓటు వేసి ముచ్చటగా మూడవసారి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట: ఢిల్లీ నేతల పప్పులు మన తెలంగాణ రాష్ట్రంలో ఉడకవని మతతత్వ బీజేపీ, వారంటీలు లేని గ్యారెంటీలతో ప్రజలను గందరగోళానికి గురి చేసే కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి ,స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం గాజుల రామారం రోడా మేస్త్రి నగర్ అక్సా మసీద్ ప్రాంతానికి చెందిన 50 మంది యువకులు గాజులరామారం డివిజన్ ఉపాధ్యక్షులు ఇబ్రహీం ఖాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గఫ్పర్ వారి మిత్రబృందం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదిన్నర ఏండ్లలో శాంతిభద్రతలకు ఏ ఒక్క ఆస్థానం లేకుండా అభివృద్ధి - సంక్షేమమే పర మావధిగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. కుత్బుల్లాపూర్ కోటపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో అజ్జు, వసీం, అర్షద్, ఫెరోజ్, ఇద్రిఫ్, జహీర్, సమీర్, మొయిజ్, సమిలతో పాటు 50 మంది ఉన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి, మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో- ఆపరేటివ్ చైర్మెన్ మన్నె రాజు, బీఆర్ఎస్ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, అబ్దుల్ ఖాదర్, డాక్టర్ హుస్సేన్ పాల్గొన్నారు.



అభివృద్ధి చూసి ఓటు వేయాలి



- అభ్యర్థి మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కండ్ల ముందు జరుగుతున్న అభివృద్ధి చూసి ఓటు వేయాలని కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ఆయన కేపీహెచ్‌బీలో ప్రజా ఆశీర్వాద ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నికలకు సమయం ఆసన్నమైన వేళ ప్రతి ఒక్కరు ఆలోచించి ఓటు వేయాలన్నారు. ప్రతినిత్యం అందుబాటులో ఉండే వ్యక్తిగా గత పదిఏండ్ల నుంచి వేలకోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా మార్చామన్నారు. రాబోయే రోజుల్లో కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచే విధంగా అందరూ కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో కేవలం పదేండ్ల కాలంలో ఎన్నో ఫ్లైఓవర్లు.. అండర్ పాస్ బ్రిడ్జిలు నిర్మించామని ట్రాఫిక్ సమస్యలు పూర్తిగా ప్రక్షాళించడానికి ఇంకా అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. తనకు కారు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
మంగళవారం | నవంబర్ 28, 2023 | www.navatelangana.com

మేడ్చల్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం



నవతెలంగాణ-కీసర

మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ గెలుపు ఖాయమని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కేరళ మాజీ హోం మంత్రి రమేష్ చెన్నితాల అన్నారు. దమ్మాయిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు నక్కా ప్రభాకర్‌గౌడ్‌లతో కలిసి మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేసే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ప్రజా ఆశీర్వాదంతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందన్నారు. కార్యక్రమంలో దమ్మాయిగూ డ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్ప రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సామల శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి పాల్గొన్నారు.

ఓటమిని అంగీకరించిన మల్లారెడ్డి

- నియోజకవర్గంలో విచ్చలవిడిగా ఓటర్లకు డబ్బు పంపిణీ
- ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం
- కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గంలో ఓటమిని అంగీకరించి విచ్చలవిడిగా పార్టీ కార్యకర్తలతో డబ్బు పంపిణీ చేస్తున్నారని కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్ అన్నారు. సోమవారం ఫిర్జాదీగూడలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మంత్రి మల్లారెడ్డి అధికారులను అడ్డం పెట్టుకుని ఓటర్‌కు రూ.5-10వేల వరకు డబ్బు పంపిణీ చేస్తున్నారన్నారు. మేడ్చల్ అసెంబ్లీ పరిధిలోని జవహర్‌నగర్, బోడుప్పల్, పీర్జాదిగూడ, ఘట్కేసర్, గుండ్లపోచంపల్లి ఇలా అన్ని మండలాల్లో డబ్బును పంపిణీ చేస్తున్నారన్నారు. నిన్న మొన్న ఎన్నికల నియమావళికి విరుద్ధంగా సమావేశాలు ఏర్పాటు చేయించి డబ్బు పంపిణీ కోసం ప్రణాళికను చేసి ఇంటింటికీ దర్జాగా డబ్బులు పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ విషయమై మేడ్చల్ రిటర్నింగ్ ఆఫీసర్, ఎన్నికల అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదన్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఈ విషయంలో ఎప్పటికప్పుడు పరిశీలించి కఠిన చర్యలు తీసుకుని, అవినీతి మల్లారెడ్డిపై ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై చర్యలు చేపట్టాలని కోరారు.

దోపిడీ చేసింది పంచుడు తప్పా.. అభివృద్ధి ఏమీ లేదు..!

మంత్రి మల్లారెడ్డి ఈ ఐదేండ్ల కాలంలో దోపిడీ చేసింది పంచుడు తప్పా.. చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. అభివృద్ధి విషయంలో ఏ గ్రామానికి, కాలనీలకు నిధులు తేలేదని, ఆయా ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ దోపిడీ చేసి వందల ఎకరాల భూములు, అక్రమ లేఔట్‌లలో



డబ్బు వసూలు చేశారు తప్పితే మంత్రి మల్లారెడ్డి చేసింది శూన్యం అన్నారు. తన వందల ఎకరాల్లో ఉన్న కాలేజీని యూనివర్సిటీ మార్చుకున్నారని ఆరోపించారు. సంక్షేమ పథకాలను కూడా సరిగా అమలు చేయలేని దద్దమ్మ అని విమర్శించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎగ్గొట్టి, ఎన్నో ఇంజినీరింగ్ కాలేజీలు మూతబడటానికి కారణం అయ్యారని ఆరోపించారు. ఉద్యోగాల కల్పనలో బీఆర్ఎస్ విఫలమైందన్నారు.

ఎన్నికల అధికారులు విఫలం..

ఎన్నికల అధికారులు డబ్బు పంపిణీలో నిఘా పెట్టి అదుపు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారన్నారు. సి-విజిల్ ద్వారా కానీ నేరుగా కానీ ఫిర్యాదు చేస్తే మూడు, నాలుగు గంటలకు వస్తున్నారని, ఫిర్యాదు చేసిన వారి పేర్లు, వివరాలు గోప్యంగా ఉంచాలి కానీ అలా జరగడం లేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అధికార దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మేడ్చల్ నియోజక ప్రజలు విజ్ఞులు..

మేడ్చల్ నియోజకవర్గ ప్రజలు విజ్ఞులని, మంత్రి మల్లారెడ్డిని పదేండ్లుగా చూస్తున్నారని, ఆయన రాజకీయ సేవలను వ్యాపారం చేస్తున్నారన్నారు. సాయం కోసం మంత్రి దగ్గరికి వెళ్తే ఫొటోలు దిగి పంపిస్తారని, వ్యాపారం కోసం వెళ్తే ఇంట్లో రాచ మర్యాదలు చేస్తారని చెప్పారు. ఇది స్వయంగా చూసిన కార్యకర్తలే చెబుతున్నారన్నారు. ఇలాంటి దొంగ మంత్రిని ఇంటికి పంపాలన్నారు. చేయి గుర్తుకు ఓటేసి తనను గెలిపించి, మల్లారెడ్డికి బుద్ధి చెప్పాలని పిలుపినిచ్చారు.

సాధారణ ప్రసవాలే శ్రేయస్కరం

- మిసెస్ మామ్ గ్రాండ్ ఫినాలెలో సినీనటి కాజల్ అగర్వాల్
- వైభవంగా ముగిసిన ఏడో సీజన్ కార్యక్రమం
- డాక్టర్ కె.శి ల్పిరెడ్డి ఫౌండేషన్, కిమ్స్ కడల్స్ కొండాపూర్ వారి ఆధ్వర్యంలో నిర్వహణ
- సందేశాలతో ర్యాంప్ వాక్ చేసిన 40 జంటలు



నవతెలంగాన-సిటీబ్యూరో

ఇటీవలి కాలంలో ప్రసవం అంటేనే సిజేరియన్ అంటున్నారని, వాటి కంటే సాధారణ ప్రసవాలే ఎప్పుడూ శ్రేయస్కరమని ప్రముఖ సినీనటి కాజల్ అగర్వాల్ అన్నారు. సాధారణ ప్రసవాల మీద అవగాహన పెంపొందించే లక్ష్యంతో డాక్టర్ కె.శిల్పిరెడ్డి ఫౌండేషన్, కిమ్స్ కడల్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏడేండ్లుగా విజయవంతంగా నిర్వహిస్తున్న మిసెస్ మామ్ ఏడో సీజన్ గ్రాండ్ ఫినాలె కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. బ్రహ్మకుమారీస్‌కు చెందిన శాంతిసరోవర్‌లోని గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమం గర్భిణులకు మాతృత్వంలో ఉన్న సవాళ్లు, ఆనందాల గురించి తెలుసుకోవడానికి ఒక అవకాశాన్ని కల్పించింది. ఈ సందర్భంగా గ్రాండ్ ఫినాలె దశ వరకు చేరుకున్న 40 జంటలను కాజల్ అగర్వాల్ అభినందించారు. మాతృత్వం ఒక మధురానుభవం అని, అందులోని ప్రతి దశనూ తల్లిదండ్రులు ఇద్దరూ ఆస్వాదించాలని తెలిపారు. గర్భిణి అయిన భార్యను కంటికి రెప్పలా కాపాడుకోవడంతో పాటు, పుట్టబోయే బిడ్డ సంరక్షణ విషయంలో కూడా తండ్రులది చాలా కీలక పాత్ర అని చెప్పారు. భర్త చేదోడువాదోడుగా ఉంటే భార్య తన మాతృత్వాన్ని మరింత ఆస్వాదించగలదని వివరించారు. బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధి బీకే స్వామినాథన్ మాట్లాడుతూ.. గర్భిణులు ప్రశాంత చిత్తంతో ఉంటే సాధారణ ప్రసవాలు చేయడం చాలా సులభమన్నారు. ఇందుకోసం యోగా, ధ్యానం లాంటివి ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ప్రస్తుత కాలంలో ఉద్యోగాల్లో ఉండే ఒత్తిడులు గర్భిణులపై ప్రభావం చూపుతున్నాయని, సమిష్టి కుటుంబాలు ఉంటే వాటిలోని పెద్దలు ఏం తినాలో, ఏం చేయాలో అన్నీ చెప్పేవారని.. ఇప్పుడు చిన్న కుటుంబాలు కావడంతో ఇవన్నీ సరిగా తెలియక చాలా మంది ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.

గర్భ సంస్కారం అనేది చాలా ముఖ్యమైన ప్రక్రియ అని, దాన్ని కాబోయే తల్లిదండ్రులు అందరూ పాటించాలని సూచించారు. కిమ్స్ కడల్స్ ఆస్పత్రి అబ్స్టెట్రిక్స్, గైనకాలజీ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ కె.శిల్పిరెడ్డి మాట్లాడుతూ " సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడంతో పాటు కుటుంబ వ్యవస్థను మళ్లీ పరిచయం చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాం. తల్లిదండ్రులు ఏం తినాలి, పిల్లలకు ఏం పెట్టాలనే అంశాలను వారికి వివరించాం. 70-80 రకాల అంశాలను ఈ తల్లిదండ్రులకు పరిచయం చేశాం. ఇంతమందికి ఒకేచోట ఎడ్యుకేట్ చేయగలిగితే వాళ్ల సమాజంలో ఈ సందేశాన్ని పంచుతారు. సాధారణ ప్రసవం అనగానే నొప్పులు భరించలేం అన్నట్టుగా చెబుతున్నారు. ఇది తప్పు. గతంలో అన్నీ సాధారణ ప్రసవాలే ఉండేవి. తర్వాత క్రమంగా వివిధ కారణాలతో సిజేరియన్లు పెరిగాయి. ప్రసవం అనేది సహజంగా జరిగే ప్రక్రియ. దాన్ని అలాగే జరగనివ్వాలి. ఇంతకుముందు సీజన్లలో పాల్గొన్న వారిలో 85 శాతం మందికి సాధారణ ప్రసవాలే జరిగాయి. వక్రీకరణలు చాలా జరుగుతున్నాయి కాబట్టి, వీరికి అవగాహన పెంచాలి. ఇక్కడ పాల్గొన్నవారు తమ బంధువులు, స్నేహితులకు చెప్పినా నెమ్మదిగా సమాజం మొత్తం మారుతుంది" అని చెప్పారు. కిమ్స్ కడల్స్ మిసెస్ మామ్ ఏడో సీజన్ గ్రాండ్ ఫినాలెలో విజేతగా నిలిచారు. రన్నర్, ఫస్ట్ రన్నరప్, సెకండ్ రన్నరప్, బెస్ట్ హెయిర్, బెస్ట్ స్కిన్, బ్యూటిఫుల్ బ్రెయిన్... ఇలాంటి కేటగిరీలలో బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ దుర్గారావు హాజరయ్యారు. ప్రత్యేక అతిథులు, జ్యూరీ సభ్యులుగా శాషా క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ నవ్య, నుస్కా కిచెన్ వ్యవస్థాపకురాలు అపర్ణా తివారీ, కార్డ్ లైఫ్ ఇండియా టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంతోరాయ్ చౌధురి, హౌస్ ఆఫ్ మాన్సి వ్యవస్థాపకురాలు మాన్సి ఉప్పల, జేజే హాస్పిటల్‌కు చెందిన గైనకాలజిస్టు డాక్టర్ జయంతి రెడ్డి, సాగర్ చంద్రమ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తింతిషా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన

జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్



నవతెలంగాణ-కీసర

కీసర మండలం బోగారం హోలీమేరి ఇంజనీరింగ్ కాలేజీలో ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియతో కలిసి అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం చేపట్టిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఐదు శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ గదులను స్వయంగా వెళ్లి అందులో ఉన్న ఏర్పాట్లు ఎలా ఉన్నాయనే వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కౌంటింగ్‌కు హాజరయ్యే సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లకు వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ నిర్వహణ కోసం అవసరమైన బారికేడ్లను ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ భవనం ఆవరణలో గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని, నియోజకవర్గాల వారీగా కౌంటింగ్ ఏజెంట్లు వచ్చేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ప్రతి ఒక్కరికీ నిర్దేశించిన మార్గాలను సూచిస్తూ అవసరమైన చోట్ల సూచిక బ్యానర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ నిర్వహణ సమయంలో ఎన్నికల పరిశీలకుల కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని, అందులో సీసీ కెమెరాలు, వేగవంతమైన నెట్ సౌకర్యం, కంప్యూటర్‌లు, సీటింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఐదు నియోజక వర్గాలకు సంబంధించిన కౌంటింగ్ హాళ్లు, స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన కలెక్టర్, అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూంలో, కారిడార్‌లో జరిగే విషయాలు కూడా రికార్డ్ చేసే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ హాళ్లలో పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.కౌంటింగ్ సమయంలో వచ్చే కౌంటింగ్ ఏజెంట్ల కోసం టాయిలెట్ల సౌకర్యం, తాగునీటి వసతి కల్పించాలన్నారు. కౌంటింగ్‌లో పాల్గొనే సిబ్బంది కోసం భోజన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని, ప్రతి రౌండ్ కౌంటింగ్ వివరాలు సకాలంలో మీడియాకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా చూడాల్సిందిగా తెలిపారు. దీనిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంట ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

6 గ్యారంటీలే తెలంగాణకు శ్రీరామ రక్ష



- కాంగ్రెస్ తూంకుంట మున్సిపల్ బీసీసెల్ ఉపాధ్యక్షుడు టి.ఆర్ రవీందర్ గౌడ్
- జోరుగా ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-శామీర్‌పేట

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలే తెలంగాణకు శ్రీరామరక్ష అని తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ బీసీసెల్ ఉపాధ్యక్షుడు టి.ఆర్ రవీందర్ గౌడ్ అన్నారు. సోమవారం తూంకుంట మున్సిపల్ కేంద్రంలో మహిళలు ఇంటింటికీ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరించారు. హస్తం గుర్తుకు ఓటేసి మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వజ్రేష్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ఇంటింటికీ ప్రచారం



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్‌లో కంటెస్టెంట్ కార్పొరేటర్ కొత్తకొండ ఇందిరాశంకర్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తకొండ వేణు ఆధ్వర్యంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్ గెలుపే లక్ష్యంగా సోమవారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ .. గబ్బిలాల్‌పేటలో ప్రతి ఒక్కరూ చేతి గుర్తుపైన ఓటేసి వజ్రేష్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అభివృద్ధికి మలుపు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు అని పేర్కొన్నారు.

జర్నలిస్టులపై దాడి హేయమైనచర్య



నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రభుత్వ భూమిలో సహజ వనరులను అక్రమంగా తరలిస్తున్న మట్టి మాఫియాను అడ్డుకునేందుకు ఫోటోలు చిత్రీకరిస్తున్న జర్నలిస్టులపై అకారణంగా రాళ్లతో దాడి చేయడం హేయమైనన చర్య అని జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం కార్పొరేషన్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో జవహర్ నగర్ జర్నలిస్టుల సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. జవాబుదారీతనానికి నిదర్శంగా నిలిచే జర్నలిస్టులపై చేసిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలు జవహర్ నగర్‌లోని వనరులను దోచుకుతింటూ అడ్డుకోబోయిన జర్నలిస్టులపై రాళ్లతో కొట్టి, చంపేస్తానని బెదిరించడం సబబుకాదని పేర్కొన్నారు. మట్టి మాఫీయాను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈకార్యక్రమంలో అమర్, శంకరాచారి, యాదగిరి, సత్యనారాయణ, ప్రశాంత్, కిరణ్, రాము, రమేష్‌చారి, స్వామి, పవన్, గోపాలాచారి, వెంకటకృష్ణ పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై కేసు నమోదు

జర్నలిస్టు శంకరాచారిపై దాడికి పాల్పడిన నర్సింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నమని సీఐ సీతారాం తెలిపారు.

వజ్రేష్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి



- ఉప్పరి పల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్జాల బాబు

నవతెలంగాణ-శామీర్‌పేట

వజ్రేష్‌యాదవ్ అన్నను ఆశీర్వదించి కాంగ్రెస్‌ను గెలిపించాలని ఉప్పరిపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్జాల బాబు ప్రజలను కోరారు. ఉప్పరిపల్లి గ్రామంలో సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి గడపగడకూ కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తాయని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బాలేష్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ రాంచందర్, రామకృష్ణ, అంజిరెడ్డి, రాము, దయాకర్, జహంగీర్, సత్యనారాయణ, మునేశ్, మున్సిపల్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నాగమణి, నాయకురాళ్లు అరుణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక శోభయమానం



నవతెలంగాణ-కీసర

కార్తీక పౌర్ణమి సందర్భంగా కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి, చీర్యాల లక్ష్మి నృసింహ్మా స్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. శివలింగాలకు అభిషేకలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. చీర్యాల లక్ష్మీ నృసింహ్మా స్వామి ఆలయంలో సత్యనారాయణ స్వామి పూజలు నిర్వహించారు. భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కీసరగుట్ట ఆలయ చైర్మెన్ తటాకం రమేష్ శర్మ, చీర్యాల లక్ష్మీనృసింహ్మా స్వామి ఆలయ చైర్మెన్ లక్ష్మీ నారాయణగౌడ్ ఏర్పాట్లు చేశారు.

బండారిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి
- మల్లాపూర్ డివిజన్‌లో జోరుగా ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కార్పొరేటర్ పన్నాల వేదేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మల్లాపూర్ డివిజన్‌లోని బ్యాంక్ కాలనీ, మల్లికార్జున్ నగర్, శక్తి సాయినగర్, బాబానగర్, దత్తాత్రేయనగర్, చాణక్యపురి, గోకుల్‌నగర్ కాలనీలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కారు గుర్తుకు ఓటేసి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. స్థానిక కాలనీల్లో చేసిన అభివృద్ధి పనులను తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మల్లాపూర్ ఓల్డ్ విలేజ్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కరుణాకర్ గౌడ్ సోమవారం బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బండారి లక్ష్మారెడ్డి విజయానికి కృషి చేస్తానని తెలిపారు.

బండారికి జన్మదిన శుభాకంక్షలు తెలిపిన శ్రీదేవి



బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సోమవారం బీఎల్ఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, ఆమె కుటుంబ సభ్యులు, డివిజన్ నాయకులు తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

బీఎల్ఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కరుణాకర్‌గౌడ్



కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ ఆధ్వర్యంలో ప్రచారం



కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ అన్నారు. సోమవారం మీర్‌పేట్ హెచ్‌బీ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ ఫేజ్-2 కాలనీలో గడప గడపకూ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, కార్యకర్తలతో ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, లక్ష్మారెడ్డి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు 3000, ప్రతి ఇంటికీ రూ.15 లక్షల వరకు ఆరోగ్య బీమా అందజేస్తామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలే బండారి గెలుపునకు వజ్రాయుధాలని అన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యేగా బండారి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ఈవీఎం మిషన్‌లో మూడో నెంబర్‌పై ఉన్న కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్, కాలనీ నాయకులు సతీష్ రెడ్డి, సదానందం, రాజిరెడ్డి, అలీముద్దీన్, ఖాలీ, సలీముద్దిన్, జనార్ధన్, జగన్, కుమార్, హరిప్రసాద్, జాకీర్, శోభ, లక్ష్మీ, స్వాతి , డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో జోరుగా బీఆర్ఎస్ నేతల డబ్బు పంపిణీ

- డ్వాక్రా మహిళలకు ఒక్కొక్కరికి రూ.1000
- కుల సంఘాలు, ఆలయ నిర్మాణాలకు రూ.3 లక్షలు
- ప్రచారానికి వచ్చిన వారికి రూ.300
- స్థానిక సంస్థల ఎన్నికలను తలపిస్తున్న మేడ్చల్ అసెంబ్లీ

నవతెలంగాణ-హైదరాబాద్

మేడ్చల్ నియోజకవర్గంలోని ఓటర్లకు బీఆర్ఎస్ నేతలు డబ్బు పంపిణీలో దూసుకుపోతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల ప్రచారానికి కింది స్థాయి నాయకులు బతుకమ్మలు, బోనాల ఊరేగింపుతో మహిళా నాయకులతో ఆకట్టుకుంటూ, జన సమీకరణ చేస్తూ, రోడ్డు షోలు నిర్వహిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ప్రచారానికి వచ్చిన ప్రజలకు రూ.300 రహస్యంగా పంపిణీ చేస్తున్నారు. ఎన్నికల తేదీ దగ్గర పడడంతో మహిళలను ఆకట్టుకోవడానికి డ్వాక్రా సంఘంలోని మహిళలకు ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున గ్రూపులుగా విభజించి పంపిణీ చేస్తున్నారు. అదే విధంగా డ్వాక్రా సంఘాల్లో లేని మహిళలకు, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికీ రూ.1000 చొప్పున మండలంలోని కొన్ని గ్రామాల్లో పంపిణీ చేయడం పూర్తయినట్లు సమాచారం. మంత్రి మల్లారెడ్డి గతంలో ఎన్నికల కోడ్ రాకముందు మండలంలోని వివిధ గ్రామాలలో తిరిగి కుల సంఘాలు, ఆలయాల నిర్మాణానికి సొంత డబ్బు రూ.5 లక్షలు ఇస్తానని, రూ.2 లక్షలు అప్పుడే ఇచ్చి మిగతా రూ.3 లక్షలు తర్వాత ఇస్తామని చెప్పారు. కానీ మేడ్చల్ నియోజ కవర్గంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుని ప్రచారంలో దూసుకుపోతుండడంతో ప్రతికూల పరిస్థితులను గమనించిన మంత్రి మల్లారెడ్డి ఎలాగైనా గెలుపొందాలని లక్ష్యంతో కుల సంఘాలకు, ఆలయాల నిర్మాణానికి గతంలో ఇచ్చిన హామీ మేరకు ముందుగానే రూ.3 లక్షలు పంపిణీ చేసినట్లుగా విశ్వసనీయ సమాచారం. గెలుపే లక్ష్యంగా పని చేస్తున్న మేడ్చల్ బీఆర్ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి తన చతురంగ బలాలను వినియోగిస్తున్నట్లు కనిపిస్తోంది. పోల్ మేనేజ్మెంట్‌కు మరో రెండు రోజులు కీలకంగా మారనున్నాయి. మేడ్చల్ ఎన్నిక గతంలో ఎన్నడూ లేని విధంగా స్థానిక ఎన్నికలను తలపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో సైతం యథేచ్ఛగా డబ్బు పంపిణీ కొనసాగడం గమనార్హం. మంత్రి మల్లారెడ్డి ఈ ఎన్నికను ప్రెస్టేజ్‌గా తీసుకునట్లు తెలుస్తోంది. ప్రజా వ్యతిరేకత, కాంగ్రెస్ వేవ్ నుంచి తప్పించుకోడానికి అడ్డు అదుపు లేకుండా డబ్బు ప్రవాహాన్ని కొనసాగిస్తున్నట్లుగా వినపడుతోంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
మంగళవారం | నవంబర్ 28, 2023 | www.navatelangana.com

ఆరాధన టీవీ పురస్కారాలు అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆరాధన 28వ టీవీ పురస్కారాలు ఘనంగా జరిగాయి. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ వేదికగా ఆదివారం ఈ కార్యక్రమం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. 25 ఏండ్లుగా ఫోటోగ్రఫీ రంగంలో సేవలందిస్తున్న తెలుగు టెలివిజన్ స్టిల్ ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్, డిజిటల్ మీడియా వ్యవస్థాపక అధ్యక్షుడు కేవై గిరిరాజుకు ఉత్తమ ప్రసిద్ధ టీవీ స్టిల్ ఫోటోగ్రాఫర్‌గా చలనచిత్ర పరిశ్రమలో పేరెన్నికగన్న సీనియర్ ఫోటోగ్రాఫర్ స్వర్గీయ జైహింద్ సత్యం పేరుమీద జై హింద్ సత్యం స్మారక అవార్డు వరించింది. ఆంధ్రప్రదేశ్ మాజీ న్యాయమూర్తి, జస్టిస్ బి.శేషశయనారెడ్డి, ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు చేతులమీదుగా కేవై గిరిరాజు పురస్కారం స్వీకరించారు. అనంతరం ఆరాధన సంస్థ సభ్యులు సభాధ్యక్షులు, గంగోత్రి సంరక్షణ సమితి చైర్మెన్ లయన్ జి.హనుమంతరావు ఫోటోగ్రాఫర్ గిరిరాజ్ ను ఘనంగా సత్కరించారు. బుల్లితెర పరిశ్రమలో విశేష సేవలందించిన నటీనటులకు, దర్శక నిర్మాతలకు ప్రసిద్ధిగాంచిన టీవీ ఛానల్ల యాజమాన్యాలకు చెందిన పలువురుకి ఈ పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెన్సార్ బోర్డు మాజీ సభ్యులు బీరం ఇందిరా రెడ్డి, జర్నలిస్ట్ సెన్సార్ బోర్డు సభ్యులు తిరుమాని చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE RANGA REDDY DISTRICT
AT : L.B.NAGAR
O.S.No.570 OF 2023

BETWEEN:
Smt.Pillalamarri Yashoda And three others
.....Plaintiffs
AND
All Concerned and another
.....Defendants

To,
All Concerned
.....Defendant No.1

Please take notice that the plaintiffs have filed the above Suit bearing O.S.No.570/2023 on the file of Hon'ble IX Additional District Judge, Ranga Reddy District at L.B Nagar to declare them as owners of suit schedule properties and consequently to declare them as legal heirs of late P.Yadagiri S/o late Ramalingam

The above matter stands posted to **15-12-2023 at 10:30** hours before the above Court for appearance of any person/(s) opposing the same either in person or through an advocate. Failing which they would be set ex parte and the matter would be decided on merits as per records.

SCHEDULE OF PROPERTY No.1
All that open Plot No.806 Part admeasuring 133.5 square yards or its equivalent to 111.5 square meters situated at Sri Krishna Devaraya Nagar in Ward No.5, Block No.6 in Survey Nos. 201/1 and 2 of Sahebnagar Village, Hayathnagar Mandal, Ranga Reddy District under GHMC, L B Nagar Circle within the boundaries as follows: **NORTH**: Plot No.806 Part, **SOUTH:** Plot No.805, **EAST:** Plot No.809, **WEST:**30' Wide Road

SCHEDULE OF PROPERTY No.2
All that house bearing No.3-14-116/33 constructed on Plot No.33 admeasuring 375 square yards or its equivalent to 313.53 square meters in Ward No.3, Block No.9 situated at Chitra Seema Colony in Survey Nos.30, 36/1 of Mansoor abad Village, Saroornagar Mandal, Ranga Reddy District now under GHMC, LB Nagar Circle within the boundaries as follows:- **NORTH:** Plot No.34, **EAST:** 30' Wide Road **SOUTH:** 30' Wide Road **WEST**: Plot No.51.

SCHEDULE OF PROPERTY No.3
All that house bearing No.11-14-310 having 421 square feet plinth area constructed on Plot No.12 admeasuring 73.15 square yards or its equivalent to 61.16 square meters out of 385 square yards situated at Sirinagar Colony (near Yadavnagar Colony) in Survey No.9/9 (new) 9/1 (old) of Saroor nagar & Mandal, Ranga Reddy District now under GHMC, L.B Nagar Circle within the boundaries as follows:- **NORTH** : Neighbours House, **SOUTH**: Portion of third party, **EAST** : Road, **WEST:** Neighbours Plot

SCHEDULE OF PROPERTY No.4
All that house bearing No.11-14-331 having 134 square feet plinth area constructed on Plot No.12 admeasuring 23.10 square yards or its equivalent to 19.31 square meters out of 385 square yards situated at Sirinagar Colony (near Yadavnagar Colony) in Survey No.9/9 (new) 9/1 (old) of Saroor nagar & Mandal, Ranga Reddy District now under GHMC, L.B Nagar Circle within the boundaries as follows:- **NORTH** : Portion of First Party, **SOUTH** : Road, **EAST** : Road, **WEST**: Portion of Third Party

//By order of the Court//
G. Narasimha
Advocate
Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT,
AT L.B.NAGAR
I.A.NO. 63 OF 2023
IN
O.S.No. 70 OF 2023

Between:
Smt.N.Balamani & others
.....Petitioners/Plaintiffs
And
Sri.Chilukury Lachi Reddy & Others
.....Respondents/Defendants

To: Respondents/Defendants
3.Mir Mustafa Ali S/o.MirMahmood Ali Aged about 38 years, Occ: Service in abroad R/o. H.No: 9-2-410/1, Baghdad Colony Langer House, Hyderabad - 500 002
5.Chilukury Shirisha D/o.Ch.Lachi Reddy aged about 41 years, Occ: Housewife R/o.H.No: 5-8-100, Sagar Housing Complex Sagar Road, Vanasthalipuram, Hyd-70
7.Sargari Yamini @ Chilkury Yamini W/o.S.Vijay D/o.Chiklury Channa Reddy Aged about 37 years, Occ: Pvt. Service R/o.2-3-113/1, Flat No.305, MGR Habitat Complex Road No.8, Co-operative bank colony Nagole, Hyd-68.

NOTICE

The Petitioners/Plaintiffs have filed a suit for Partition And Separate Possession in respect of Suit Schedule 'A' Property (i.e) All that agricultural land admeasuring Ac.5-20 gts., in Sy.No.138/1 situated at Kuntloor Village, Hayathnagar Mandal, Ranga Reddy District, Suit Schedule 'B' Property (i.e) All that of residential house, bearing No. 16-1-27/A/2, in Sy.No.33, 34, 35 & 36, town survey No.15/1, 15/2 & 16 admeasuring 350 Sq.yards, situated at Saidabad Village, Hyderabad, Suit Schedule 'C' Property (i.e) All that the residential house bearing MCH No. 16-1-27/1/1, admeasuring 148.69 Sq.yards with plinth area 903 Sft as per actual measurement situated at Jaya Nagar, Road No.3, Saidabad, Hyderabad and Suit Schedule 'D' Property (i.e) All that the open land admeasuring 370 Sq.yards in Sy.No.33, 34, 35 & 36, town survey No. 15/1, 15/2 & 16 situated at Saidabad Village, Hyderabad, against you and others, where in you are the respondent/defendant No.3,5,7, the said case is posted to **06-12-2023 at 10.30 a.m.** for your appearance personally or through an advocate in the above said court, failing which, the matter will be decided on merits.

(BY ORDER OF THE COURT)
KOTHA JANARDHAN REDDY
ADVOCATE
#7-290/1, KJR Residency
Karmanghat, shakthinagar
Near TKR Kaman, Hyd-97

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT,
AT : L.B.NAGAR
I.A.NO.64 OF 2023
IN
O.S.No. 70 OF 2023

Between:
Smt.N.Balamani & others
.....Petitioners/Plaintiffs
And
Sri.Chilukury Lachi Reddy & Others
.....Respondents/Defendants

To: Respondents/Defendants
3.Mir Mustafa Ali S/o.MirMahmood Ali Aged about 38 years, Occ: Service in abroad R/o.H.No:9-2-4 10/1, Baghdad Colony Langer House, Hyderabad-500 002
5.Chilukury Shirisha D/o.Ch.Lachi Reddy aged about 41 years, Occ: Housewife R/o.H.No:5-8-100, Sagar Housing Complex Sagar Road, Vanasthalipuram,Hyd-70
7.Sargari Yamini @ Chilkury Yamini W/o.S.Vijay D/o.Chiklury Channa Reddy Aged about 37 years, Occ:Pvt. Service R/o.2-3-11 3/1, Flat No.305, MGR Habitat Complex Road No.8, Co-operative bank colony Nagole, Hyd-500 068.

NOTICE

The Petitioners/Plaintiffs have filed a suit for Partition And Separate Possession in respect of Suit Schedule 'A to D' Properties, Suit Schedule 'D' Property (i.e) All that the open land admeasuring 370 Sq.yards in Sy.No.33, 34, 35 & 36, town survey No.15/1, 15/2 & 16 situated at Saidabad Village, Hyderabad, against you and others, where in you are the respondent/defendant No.3,5,7, the said case is posted to **06-12-2023** at 10:30 a.m. for your appearance personally or through an advocate in the above said court, failing which, the matter will be decided on merits.

(BY ORDER OF THE COURT)
KOTHA JANARDHAN REDDY
ADVOCATE

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE CHEVELLA, R.R. DISTRICT
AT: CHEVELLA
O.S. NO. 574 OF 2023

BETWEEN:-
Yousuf Shareef Mohammed & Others
.....Plaintiffs
AND
1. The Tahsildar, Chevella Mandal, Rangareddy.
2. All Concerned.
.....Defendants

To,
All Concerned.
.....Defendants No.2

Please take notice that the abovenamed Plaintiff have filed a suit for Declaration to declare the Plaintiffs as legal heirs of Late. Sajida Begum and the same is stand posted to **19-12-2024**, if anybody having any objection in the above suit, appear at 10:30 a.m. before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the law.

// By order of the Hon'ble Court//
M/s MOHD RASHEEDUDDIN
Advocate & Associates
Cell No.8008000750
Office at # 9–4–115/C, Mawin Super Plaza, Tolichowki X Road, Hyderabad–500008. T.S. India.

IN THE COURT OF II ADDITIONAL JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT : UPPAL
AT : L.B.NAGAR
O.S.No. 1614 of 2022

Between:-
P.Ashok Kumar
.....Plaintiff
And
Ilaiah
.....Defendant

To,
Ilaiah S/o Chandraiah, aged about 65 years, Occ: Business, R/o. Plot No.6, in Sy.No.54, Swaroop Nagar Colony (Now Adarsh Nagar), Uppal Khalsa Village, under GHMC Uppal Circle, Uppal Mandal, Ranga Reddy District Now Medchal Malkajgiri District
...Defendant

NOTICE

The above named Plaintiff filed the above suit against you for Declaration of Title, Recovery of Possession and Mandatory Injunction in respect of Suit schedule property i.e., All that property admeasuring 19 square Yards with structures on the South Eastern side of plot No.6 in Sy.No. 54 out of total extent of 400 Sq.Yds., with H.No.4-125/A/6 (New No.2-20-6/30/6) situated at Swaroop Nagar Colony Now Adarsh Nagar), Uppal Khalsa Village, under GHMC Uppal Circle, Uppal Mandal, Ranga Reddy, Now Medchal Malkajgiri District. Said suit stands posted to **3-1-2024 at 10.30 A.M.** for your appearance. If you fail to appear on the said date before the said Court, the matter will be disposed of in accordance with law.

// By Order of the Court//
D.Vijayender Rao
Advocate
G-2, H.No.2-2-18/31/B/1, D.D.Colony, Bagh Amberpet, Hyderabad-13

మహారాజశ్రీ నంద్యాల ప్రిన్సిపల్ జూనియర్ జడ్జ్ గారి కోర్టులో
O.S.No:638/2020

చేగిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,**s/o** లేట్ రామిరెడ్డి రిటైర్డ్ గవర్నమెంట్ సర్వెంట్,**R/o. D.No.29-152,SBI** కాలనీ,నంద్యాల టౌన్,నంద్యాల జిల్లా.
.... వాది

v/s

1.షేక్ హుస్సైన్ బాష @ మున్నా **&**మరొకరు
.... ప్రతివాదులు

2.వ ప్రతివాది అడ్రస్;-
SVKR INFRA INDIA LIMITED, 6-3-347/9/N,NV Plaza,3rd floor, ద్వారక పూరికాలనీ,పంజాగుట్ట,హైదరాబాద్-82
Reb.by its.డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి,
S/o S.K. చెన్నా రెడ్డి,హైదరాబాద్.

2వ ప్రతివాదికి దావా సమన్సు

పైదావా నందు,ప్రతివాదులైన మీపై,వాది దావా దాఖలు చెయ్యగా,కోర్టు వారు 2వ ప్రతివాదిలైన మీకు సమన్లు ఎన్నిసార్లు పంపిననూ,మీ నుండి ఎటువంటి జవాబు లేనందున,పై కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా మీ హాజరుకై 18.12.2023వ తేదిన ఉదయం 10;30 గంటలకు మీరు గానీ,మీ తరుపున న్యాయవాది గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెనని ఆద్దేశించడమైనది.లేనియెడల మీకు పరోక్షముగా దావా తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

వాయిదా; 18.12.2023

ఇట్లు
K. సాయి స్వరూప్
వాది తరపున అడ్వకేట్
నంద్యాల.

IN THE COURT OF THE III ADDL.DISTRICT JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT,
AT KUKATPALLY
O.S.No. 1407 of 2017

Between:-
M/s.C.K. FABRICS PRIVATE LIMITED,
....Plaintiff
And
M/s. YVR MEDVISION PRIVATE LIMITED,
....Defendant

To,
M/s. YVR MEDVISION PRIVATE LIMITED, At 3-5-82/105, Plot No.8, Seetha Nilayam, Vivenkananda Nagar Colony, Kukatpally, Hyderabad
.....Defendant

Take notice that the Plaintiff filed the above Suit for Recovery of Money and the suit is stands posted to 03/01/2024. You are hereby directed to appear before the above said Court on **03/01/2024 at 10.30 a.m.** either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available o**n record.**

(BY ORDER OF COURT)
Sd/-
M/s.K.Raja Reddy,
A.V. Sujith Kumar,
Advocates,
Hyd.
Counsel for the Plaintiff

మహారాజ శ్రీ ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A.NO.775/2023
IN
O.S.NO.189/2018

Between :
దగ్గుబాటి సీతారామాంజనేయులు
....పిటీషనరు
వర్సెస్
గుజ్జ సంపత్‌రావు (లేటు), మరియు ఇతరులు
....రెస్పాండెంట్లు

టు,
Respondent No.4.
Patimidde Asha, W/o. Naveen, Aged 34 Years,R/o. Door No.5-3-39, Asha Enterprises, PINC PURPLE, Near Ramalayam, Opp. to Amron Batter Shop, Vivekananda Nagar Colony, Kukatpalli, Hyderabad.
City Civil Courts, Secunderabad.

పై నెంబరు పిటీషను పిటీషనరు నీపై కోర్టులో పిటీషను దాఖలు చేసియున్నందున మీరు శ్రీ కోర్టువారి నుంచి ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేస్తున్నారు. కాబట్టి తేది 01.12.2023 న ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరు ద్వారా గానీ హాజరై నీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెయును. లేని యెడల నీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా నీకు తెలియజేయటమైనది.

// శ్రీ కోర్టు ఉత్తర్వుల ప్రకారము //
బి.ఆదిబాబు
పిటీషనర్స్ తరపున అడ్వకేట్
ఒంగోలు
సెల్ నెం: 9573949239

IN THE COURT OF THE HON'BLE VI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT
AT : HYDERABAD
O.S.NO. 3319 OF 2019

Between:
S.Kiranjeet Kaur Gill, D/o.Sardar Kishan Singh, W/o Gill S.Kamal jeet Singh, Occ:House wife, aged about 55 years,R/o.H.No.21-1-865 to 870, Rikab Gunj, Charminar,Hyd
.....Plaintiff
AND
1.Smt. Pentamma & others.
.....Defendants

To,
1.Smt.Pentamma W/o.Not known, aged about 55 years, Occ: House hold, R/o.Municipal No.1-2-605/A/18, Banda Maisamma Temple, Near Lower Tank Bund, SuriTower, Hyderabad.
.....Defendant No.1

NOTICE

Please take notice that in the above said Suit has filed in OS No.3319 of 2019 on the file of VI Junior Civil Judge, City Civil Court at Hyderabad. The plaintiff has filed suit for Perpetual Injunction and that the said above suit is posted on **06.12.2023** and you are the defendant No.1 in main suit and as per the Hon'ble court has directed to issue paper publication in Nava Telangana Telugu Daily News Paper. Therefore, the defendant No.1 may require to appear before the Hon'ble Court on **06-12-2023 at 10.30 A.M** either in person or through your advocate. failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

// BY ORDER OF THE HON BLE COURT //
M/S.SURESH SHIV SAGAR,
ADVOCATE,
(Off: 5-9-58, Gupta Estates, Ground Floor, Basheer Bagh X' Roads, Hyderabad.)

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
మంగళవారం నవంబర్ 28, 2023 www.navatelangana.com

‘షేక్ అక్బర్‌ను ఆశీర్వదించండి’



నవతెలంగాణ - ఎల్బీనగర్

మలక్‌పేట్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని, చేయి గుర్తుకు ఓటేసి ప్రజా పాలన తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ షేక్ అక్బర్‌ను ఆశీర్వదించాంటూ ఆ పార్టీ సీనియర్ నాయకులు విజయసింహారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మూసారాంబాగ్ డివిజన్‌లోని సలీంనగర్ 1, 2, శ్రీపురం కాలనీ, రత్నం బస్తీ తదితర ప్రాంతాలలో సోమవారం షేక్ అక్బర్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పేద, మధ్య తరగతి ప్రజల కష్టాలను తీర్చేందుకు ఆరు గ్యారెంటీలతో పాటు అందరికీ ఆమోద యోగ్యమైన మేనిఫెస్టోను మీ ముందకు తెచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వస్తే మహిళలు మహారాణులు అవుతారని అన్నారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్, నాయకులు బద్దం సంగిరెడ్డి, సురేందర్‌రెడ్డి, కిరణ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వరద నీటి కోసం బాక్స్ డ్రైన్స్ నిర్మించాం

• ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ- ఎల్బీనగర్

గడ్డి అన్నారం డివిజన్‌లో వరద నీటి కోసం బాక్స్ డ్రైన్స్ నిర్మించి, ప్రజలను వరద ముంపు నుండి కాపాడినట్లు ఎల్బీనగర్ బీఆర్ ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. గడ్డిఅన్నారం డివిజన్ లో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే..ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు బి. వెంకటేశ్వర్ రావు, రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారంలో మహిళలు..

నవతెలంగాణ - వనస్థలిపురం

ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని పలు



కాలనీల్లో మహిళలు ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పథకాలను ఓటర్లకు వివరిస్తూ, సుధీర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులకు పట్టం కట్టాలని కోరారు.

నవతెలంగాణ - సంతోష్ నగర్



ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సీనియర్ నాయకులు వింజమూరి రాఘవచారి సోమవారం చంపాపేట్ డివిజన్ కర్మన్ఘాట్ పలు కాలనీలలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఎండి సర్ఫుద్దీన్, సన్ను, లక్ష్మి, రజిత, లలిత భాయి, ప్యారి పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి

ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని తెలంగాణ జన జాగృతి ఫోరం అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి అన్నారు. ఈ మేరకు



సోమవారం సుధీర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మరొకసారి సుధీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, సాయమ్మ, మనెమ్మ, రజిత, సునీత, కలమ్మ జంగమ్మ, మంగమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి

చైతన్యపురి డివిజన్ ప్రభాత్ నగర్ కాలనీలో ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి



సుధీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం ఇంటింటీ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త తనయుడు శరత్ చంద్ర, కర్మన్ఘాట్ హనుమాన్ దేవస్తానం మాజీ చైర్మన్ కోతి నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి, ఏమిరెడ్డి భూపేష్ రెడ్డి, శ్రీకాంత్, సుధాకర్ ఏనుగంటి, నరేష్ రెడ్డి, సాయి కిరణ్, కృష్ణ, అఖిల్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

దేవి రెడ్డి కబ్జాలపై న్యాయ పోరాటం చేస్తా

బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి



నవతెలంగాణ - హయత్‌నగర్

దేవిరెడ్డి కబ్జాలపై న్యాయ పోరాటం చేస్తామని ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. మన్సూరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్బీనగర్ ప్రస్తుత ఎమ్మెల్యే గతంలో 2009లో హుడా చైర్మన్ గా ఉన్న సమయంలో రంగారెడ్డి జిల్లా కోర్ట్ పక్కన ఉన్న 6735 చదరపు గజాల స్థలాన్ని అప్పట్లో డెక్కన్ క్రానికల్ సంస్థకు కేటాయింపు చేయగా.. అనివార్య కారణాల వలన దానిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవడంతో అప్పటికి ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా ఉన్న దేవి రెడ్డి సుధీర్ రెడ్డి దానిని టీఎన్ఆర్ పేరిట తక్కువ ధరకు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. అదేవిధంగా హయత్‌నగర్‌లో 1000 గజాల పార్క్ స్థలం, మన్సూరాబాద్‌లో 51/2 లో ఎక్సైజ్ శాఖకు చెందిన సర్కారు భూమిని కబ్జా చేసినట్లు ఆరోపించారు. ఆయన వెంట రవీందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, అంజన్ కుమార్, స్నేహ రెడ్డి, రామేశ్వర్, ఆనంద్ పాల్గొన్నారు.

నవతెలంగాణ- వనస్థలిపురం

బీజేపీ అభ్యర్థి సామరంగారెడ్డికి మద్దతుగా



బీఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డిలు సోమవారం డివిజన్ పరిధిలోని స్వామి వివేకానంద పార్క్, రాజీవ్ గాంధీ పార్క్‌లలో వాకర్స్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు కమలం గుర్తుకు ఓటేసి, సామ రంగారెడ్డిని గెలిపించాలని వాకర్స్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొంతం నవ కిషోర్ రెడ్డి, భూపాల్‌రెడ్డి, శంకరయ్య గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -వనస్థలిపురం



ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని మెడికల్ అండ్ హెల్త్ కాలనీ, పోలీస్ కాలనీ, గాయత్రీ నగర్, స్నేహమైనగర్ కాలనీలో సోమవారం కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు.

అందరికీ తాగునీరు అందిస్తాం

• మధు యాష్కీ గౌడ్



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో అందరికీ తాగు నీరు అందిస్తామని కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీగౌడ్ హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం నియోజకవర్గంలోని రోషన్ దౌలలో మధుయాష్కీ గౌడ్ బస్తీ నిద్ర చేశారు. తర్వాత బస్తీలో గల్లీ గల్లీలో తిరుగుతూ, ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా మహిళలు తమ తమ ఇండ్లకు నల్లాల కనెక్షన్ లేదని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ఫిర్యాదు చేశారు. అనంతరం మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం నల్ల కనెక్షన్ ఇవ్వకుండా ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్నారని విమర్శించారు. ఆరు గ్యారెంటీలతో పాటు నేను మరొక గ్యారెంటీ ఇస్తున్న మీ అందరికీ మంచినీళ్ల అందేలా చూసుకునే బాధ్యత నాది అని భరోసా ఇచ్చారు. ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, మౌళి చిచ్చ, సంజీవ, శివ పాల్గొన్నారు.

నవతెలంగాణ - వనస్థలిపురం



ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్‌ను గెలిపించాలని కోరుతూ బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని పలు కాలనీలో ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజశేఖర్ ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లకు కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ప్రచారం కొనసాగించారు.

నవతెలంగాణ - ఎల్బీనగర్



హస్తినాపురం డివిజన్‌లో భూపేష్ గుప్తా నగర్, నందనవనంలలో సీపీఎం పార్టీ నాయకులు, నిర్వాసితులతో కలిసి సోమవారం ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలు వారి ఇండ్లకు పట్టాలు ఇప్పించాలని కోరారు. అనంతరం మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గూడు లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు. రేషన్ కార్డులు, మహిళలకు రూ.2500, ఉచిత బస్సు ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్, 200యూనిట్లు ఉచిత కరెంటు ఇస్తామని భరోసా ఇచ్చారు.

నవతెలంగాణ - వనస్థలిపురం



ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కి గౌడ్‌కు మద్దతుగా టీపీసీసీ ప్రచార కమిటీ కో-కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్ సారథ్యంలో సోమవారం హయత్ నగర్ డివిజన్‌లో కమలానగర్, సుభద్రా నగర్, భూలక్ష్మి నగర్ కాలనీలల్లో ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ మహిళా కాంగ్రెస్ ప్రచార కమిటీ అధ్యక్షురాలు వరలక్ష్మీ గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు అనసూయ, సుజాత రెడ్డి, లక్ష్మి కుమారి, రాగసుధ, వేముల అమరావతి, ఎన్.కే సింగ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వనస్థలిపురం



గురునానక్ జయంతి సందర్భంగా సోమవారం గురుద్వార్‌ను కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను సిక్కు సోదరులకు వివరించారు. చౌదరి జయంత్ సింగ్, ఏఐసిసి అబ్జర్వర్ దీపా పాల్గొన్నారు.

నవతెలంగాణ - నాగోల్



కాంగ్రెస్‌ను గెలిపించి కేసీఆర్ అహాన్ని అణిచి వేయాలని కాంగ్రెస్, సీపీఐ నాయకులు అన్నారు. సోమవారం ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్‌ను గెలిపించాలని జైపూర్ కాలనీ ఫేస్ వన్ కార్యదర్శి ఎండీ బషీర్ అలీ, మండల కార్యవర్గ సభ్యులు రాసిమల్ల రాజేందర్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ స్పోక్ పర్సన్ యోగేశ్వర్ రెడ్డి, ఎల్బీనగర్ సీపీఐ కన్వీనర్ శేఖర్ రెడ్డి, కో కన్వీనర్ ఉప్పల్ మండల కార్యదర్శి రామ్ నారాయణ, కో కన్వీనర్ కందుల సుధాకర్, జైపూర్ కాలనీ ఫేస్ టు కార్యదర్శి డి.రాములు, ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, సీపీఐ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్

మంగళవారం | నవంబర్ 28, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంకటేశం గుప్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

నవతెలంగాణ - చైతన్యపురి



గోషామహల్‌లో రాజకీయ వ్యూహాలు..



నవతెలంగాణ - ధూల్ పేట్

గోషామహల్‌లో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు వారి గెలుపు కోసం ప్రచార వ్యూహాలు కొనసాగుతున్నాయి. ప్రధాన పార్టీలతో పాటు వివిధ పార్టీల పోటీతో రాజాసింగ్ ఎత్తుగడలు తలకిందులు అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మరో పక్క బీఆర్ఎస్ నుంచి టిక్కెట్ ఆశించి గెలిచిన నంద కిషోర్ వ్యాస్ బిలాల్ తన కేడర్‌లోనే వ్యతిరేకతలు వినిపించడంతో కేటీఆర్ సమావేశమై బహిరంగ మీటింగ్ నిర్వహించి క్యాడర్ ను బలపరిచారు. కాంగ్రెస్ తన పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు సునీత రావు ప్రచారం తనదైన శైలిలో స్థానిక క్యాడర్ ప్రచారం ముమ్మరంగా కొనసాగుతుంది. దీంతో బీజేపీ రాజసింగ్ హ్యాట్రిక్ సాధించాలనే ప్రయత్నాలు అంతర్గంగా విఫలమవుతుం డటంతో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్య యోగి నాథ్‌తో ఈ నెల 25న ప్రచార ర్యాలీ భహిరంగ సభ నిర్వహించారు.

ప్రచారంలో దూకుడు పెంచిన బీఆర్ఎస్..

గోషామహల్‌లో బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో దూకుడు పెంచింది. మొన్నటి వరకు ఆసంతృప్త నేతల బుజ్జగింపులు, కుల సంఘాలతో చర్చలు, అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ గురువారం నుండి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఉదయం నుండి సాయంత్రం వరకు నిరంతరాయంగా గడప గడపకూ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రచారంలో దూకుడు పెంచారు.

మళ్ళీ బీజేపీ జెండా ఎగుర వేయాలని..

నియోజకవర్గంలో మళ్ళీ బీజేపీ జెండా ఎగురవేసి, తన సత్తా చాటాలని రాజాసింగ్ ఎన్నికల ప్రచారంలో ముందు వరుసలో దూసుకు పోతున్నాడు. ఈ మధ్య కాలంలో వివాద వ్యాఖ్యలు చేశారని రాజాసింగ్ సుమారు ఏడాది పాటు పార్టీ నుండి సస్పెండ్ చేసినా అధిష్టానం ఎట్టకేలకు సస్పెన్షన్ ఎత్తివేసి, రాజాసింగ్ పేరు ఖరారు చేసింది తెలిసిందే. దీంతో రెట్టింపైన ఉత్సాహంతో పాదయాత్రలతో ప్రచారం చేస్తున్న ఆయన దూకుడు చూసి పార్టీ క్యాడర్లోనే అసహనాలు వ్యక్తం కావడం గమనార్హం. దీంతో కేంద్రం నుండి ఆదిత్య యోగినాథ్ ప్రచారానికి పిలిచి, క్యాడర్లో బలం పెంచారు.

కాంగ్రెస్ ప్రచారం కలిసొచ్చేనా..?

గోషామహల్ కాంగ్రెస్ అభ్యర్థి సునీతరావు ఎన్నికల ప్రచారంలో ఉన్నప్పటికీ క్రమేపీ పుంజుకుంటున్నారు. సునీతరావు స్థానికురాలు కాకపోవడంతో మొదల్లో ప్రచారంలో కాస్త వెనుకబడినా, స్థానిక ముఖ్య నేతలను కలిసి బుజ్జగిస్తుండటం, పార్టీ గెలుపు కోసం అందరూ సమిష్టిగా పనీయాలని పార్టీ అధిష్టానం నుండి ఆదేశాలు రావడంతో అలక వీడిన కాంగ్రెస్ నేతలు ఒక్కొక్కరుగా సునీతరావుతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. దీంతో క్యాడర్లో కొత్త ఉత్తేజాన్నిచ్చింది.

సిటీ కాలేజీలో పీజీ స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ - ధూల్ పేట్

2023 - 24 విద్యా సంవత్సరానికి సిటీ కాలేజీలో పీజీ విభాగంలో స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్సీ బయో టెక్నాలజీ, ఫిజిక్స్, మేథమాటిక్స్, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్, ఎంఏ ఇంగ్లీష్, ఎంకాం లలో ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు ఈ రోజు ఉదయం 10గంటల నుండి ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. అర్హతలు కలిగిన విద్యార్థులు సంబంధిత శాఖల అధిపతులను కలవాలని సూచించారు.

'కమలం' గుర్తుకు ఓటేసి ఆశీర్వదించండి

• అందెల శ్రీరాములు యాదవ్

నవతెలంగాణ - మీర్ పేట్

కమలం పువ్వు గుర్తుకు ఓటేసి, తనను ఆశీర్వదించాలని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ యువకులు అందెలకు మద్దతుగా సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గెలిపిస్తే స్థానికంగా ఉండే రోడ్లు, డ్రైనేజీని బాగు చేస్తామన్నారు. ఇంటి ట్యాక్స్‌లు, నల్లా బిల్లులను



సగం తగ్గించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధ్యక్షుడు పెండ్యాల నర్సింహ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

- ఇద్దరు నిందితులు అరెస్ట్, ఆటో స్వాధీనం

నవతెలంగాణ- సంతోష్ నగర్

మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని మలక్‌పేట్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. డీపీఈఓ కే పవన్ కుమార్ ఆదేశం మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ జె. గోపాల్ తెలిపిన వివరాల ప్రకారం.. చంపాపేట్ డివిజన్ పరిధిలోని మంద మల్లమ్మ గార్డెన్స్ వద్ద మద్యం బాటిళ్లను ఆటోలో అక్రమంగా తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం అందింది. సికింద్రాబాద్ ఎక్సైజ్, ప్రొహిబిషన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, శివజ్యోతి ఆదేశాల మేరకు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆటోలో సోదాలు నిర్వహించగా అక్రమంగా తరలిస్తున్న 15 కాటన్ల బీరు బాటిళ్లు, 20 బాటిళ్ల రాయల్ స్టాక్ విస్కీ, 177 లీటర్ల బీర్లు, 3.6 లీటర్ల విస్కీ లభించిందని పేర్కొన్నారు. మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు చంపాపేటకు చెందిన దీపక్ చంద్, ఆశోక్‌లు. వారిద్దరి అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ వివరించారు. ఆటోను సీజ్ చేశారు. దాడుల్లో మలక్‌పేట ఎక్సైజ్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్, ప్రసాద్, సురేందర్, శంకర్, కవిత, పావని పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశా



- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

కొట్లాది రూపాయల నిధులతో గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశానని, మరొకసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే రెట్టింపు అభివృద్ధి చేస్తానని ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కుత్బుల్లాపూర్, గౌరెల్లి బాచారం, సద్దుపల్లి, తారమతిపేట, బలిజగూడ అబ్దుల్లాపూర్‌మెట్ తదితర గ్రామాలలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, దండెం రామిరెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, దండెం రాంరెడ్డి, సర్పంచులు ముద్దం స్వరూప వీరస్వామి, తుడుం మల్లేష్, చెరుకు కిరణ్ కుమార్ గౌడ్, నాయకులు లెక్కల విఠల్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నా జీవితం ప్రజా సేవకే అంకితం : సబితమ్మ



నవతెలంగాణ- బడంగ్‌పేట్

నా జీవితం ప్రజా సేవకే అంకితం చేశానని మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుల్తాన్ పూర్, బాలాజీ నగర్, మల్లాపూర్‌లలో సోమవారం నిర్వహించిన రోడ్ షో మంత్రి మాట్లాడారు. ఇప్పటికే వేలాది కోట్ల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి, తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే..మహేశ్వర నియోజకవర్గ రూపురేఖలు మార్చివేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమం పట్టని బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఓట్లు అడిగే నైతిక హక్కులేదని మండి పడ్డారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో మానవీయ కోణంలో ఆలోచించి, అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. రాష్ట్రం అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చిందని అది కేసీఆర్, కేటీఆర్ వలనే సాధ్యమైందని కొనియాడారు. మళ్ళీ సీఎంగా కేసీఆర్‌ను గెలిస్తేనే ప్రజా పాలన వస్తుందన్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుండి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు 6600 కోట్లతో మెట్రో నిర్మించనున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత బాలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఫ్లై ఓవర్, నియోజకవర్గానికి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో రూ.176 కోట్ల నిధులతో మెడికల్ కళాశాలకు కూడా శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. రూ.1200 కోట్లతో కొత్తపేటలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, రూ.10 కోట్లతో జల్ పల్లిలో 30 పడకల ఆస్పత్రి, రూ.6 కోట్లతో మహేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 50 పడకలుగా అప్ గ్రేడ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 13 బస్తీ దవాఖానలు,8 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లు, 16 పల్లె దవాఖానలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సబితా ఇంద్రారెడ్డికి పట్టం కట్టండి..

సబితా ఇంద్రారెడ్డికి పట్టం కట్టాలని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. రూ.3వేల కోట్లతో మహేశ్వరం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి బాటలు వేసిన సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జే.భారతమ్మ, కౌన్సిలర్ దండు గణేష్, మాజీ సర్పంచ్ బొర్ర జగన్ రెడ్డి, ఉప సర్పంచ్ పి.వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు కడారి పెద్దయ్య యాదవ్, నాయకులు బాలు నాయక్, నర్సింహా నాయక్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ నేతలు డబ్బు సంచులతో వస్తున్నారు...

నవతెలంగాణ - మీర్ పేట్

కష్టాల్లో కనిపించని నాయకులు..ఓట్ల కోసం డబ్బు సంచులతో వస్తున్నారని, ఆలోచించి ఓటు వేయాలని మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మీర్‌పేట్ చౌరస్తా, 38,39వ డివిజన్లలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేటర్లు సిద్దాల బీరప్ప, మదారి సురేఖ రమేష్, ఉయ్యాల నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఆత్మీయ సభలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కష్టాల్లో ఆదుకొని, అండగా ఉన్న నాయకులకు ఓటు వేస్తారో.. డబ్బు సంచులతో వచ్చిన నేతలకు ఓటు వేస్తారో ఆలోచించాలని ప్రజలను కోరారు. మహేశ్వరం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, ఈ ఎన్నికల్లో మీ అందరీ ఆశీర్వాదాలు కావాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటేసి, అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.





బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యం

- మహేశ్వరం బీఎస్పీ అభ్యర్థి కొత్త మనోహర్ రెడ్డి

నవతెలంగాణ - మీర్ పేట్

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యమని మహేశ్వరం నియోజకవర్గం బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం మీర్ పేట్, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగుల రాజ్యం రావాలంటే ఏనుగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. 90 శాతంగా ఉన్న బడుగు, బలహీన వర్గాలను మోసం చేస్తూ, కేవలం ఓట్ల కోసం మాత్రమే వాడుకొని..కూర్చిలో కూర్చొని ఒక్క శాతం ఉన్న వాళ్లు పెత్తనం చెలాయిస్తున్నారని మండి పడ్డారు. అందుకే బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గెలిచిన వెంటనే రూ.400కే గ్యాస్ సిలిండర్, అర్హులైన వృద్ధులకు నెలకు రూ.4000 పింఛన్, అర్హులైన ప్రతి మహిళకు రూ.3000 పింఛన్, రూ.15లక్షల ఆరోగ్య బీమా, ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి నిరుపేద కుటుంబానికి 60గజాల నివాస స్థలం, అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు గుడ్ల శ్రీనివాస్ మహరాజ్, ఇందుమతి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

లాల్ బహదూర్ నగర్‌లో
4గురు ఎమ్మెల్యే అభ్యర్థులపై క్రిమినల్ కేసులు

నవతెలంగాణ - హయత్‌నగర్

2023 అసెంబ్లీ ఎన్నికల్లో లాల్ బహదూర్ నగర్ నుండి మొత్తం 48 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు బరిలో ఉన్నారు. ప్రతి అభ్యర్థి తన ఆస్తులు, అప్పులు, వారిపై నమోదు అయిన కేసుల వివరాలు ఎన్నికల అఫిడవిట్ లో పొందు పర్చాలి. అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ నుండి బరిలో ప్రస్తుత ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిపై ఒక కేసు, కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్‌పై ఒక కేసు, బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డిపై 10 కేసులు, యుగ తులసి పార్టీ అభ్యర్థి గోరకంటి వినోద్ కుమార్‌పై 2 క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఎన్నికల అధికారులు వివరించారు.

ధనార్జనే ధ్యేయంగా పని చేస్తున్న కేసీఆర్

- మహేశ్వరం అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ- బడంగ్ పేట్


సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ..ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని మహేశ్వరం అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బాలాపూర్ బండ్లగూడ కల్సా సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి పెంటారెడ్డి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అనంతరం బాలాపూర్ గ్రామంలో కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి రెడ్డి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు నేనావత్ బాలునాయక్, మహేశ్వరి జైహింద్, బండారి మనోహర్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బాలింగని జంగయ్య, పన్నాల రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి

రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఈ ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని కాంగ్రెస్ పార్టీ ఆర్కేపురం డివిజన్ మహిళ సీనియర్ నాయకురాలు తమలపాకుల హర్షలత అన్నారు. సోమవారం ఆర్కేపురం డివిజన్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డికి మద్దతుగా డివిజన్ పరిధిలోని ఆర్కేపురం, టెలిఫోన్ కాలనీ, అల్కాపురి కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హర్షలత మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని వనరులను కల్వకుంట్ల కుటుంబం దోసుకుందని ఆరోపించారు. ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో శకుంతల, శిరీష చౌదరి, నిర్మలా రెడ్డి, సోనీ, ధనలక్ష్మి, శ్రీవల్లి, సునీతరెడ్డి, బాలమణి, నాగ వల్లి తదితరులు పాల్గొన్నారు.



ఈసారి జాతీయ పార్టీలకు
దడ పుట్టించేలా స్వతంత్ర అభ్యర్థులు..



నవతెలంగాణ - హయిత్ నగర్

ఈసారి 2023లో జరిగే అసెంబ్లీ ఎన్నికలు చాలా రసవత్తరమైన పోరుకు సిద్ధమైందని చెప్పవచ్చు. 2009లో నూతనంగా ఏర్పాటైన లాల్ బహదూర్ నగర్‌లో ఇప్పటి వరకు మూడు సార్లు ఎన్నికలు జరగగా.. నాలుగో సారి జరిగే పోరులో మొత్తం 48మంది ఎన్నికల బరిలో నిల్చున్నారు. మొత్తం మూడు రకాల పార్టీలు ఉండగా..మొదటి రకం జాతీయ పార్టీలు బీఎస్పీ, కాంగ్రెస్, బీజేపీ. రాష్ట్ర(ప్రాంతీయ)పార్టీలు బీఆర్ఎస్ గుర్తింపు పొందిన పార్టీలు. రిజిస్టర్ అయిన పార్టీలు 22మంది, స్వతంత్ర అభ్యర్థులు 22మంది మొత్తం 48మంది బరిలో నిల్చున్నారు. ఎలక్షన్ కమిషన్ లో నమోదు అయిన పార్టీలు సోషల్ జస్టీస్, తెలంగాణ రిపబ్లికన్, ధర్మ సమాజ్ పార్టీ, యుగ తులసి, బహుజన లెఫ్ట్ తదితర పార్టీలు బరిలో ఉండగా.. ప్రధానంగా గతంలో చాలా మందిని ఓటమి పాలు చేసిన రోడ్ రోలర్, చపాతీ రోలర్ తో పాటుగా ఈసారి బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పేరుతో మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు ఉండడం గమనార్హం. అదేవిధంగా పోలింగ్ బూత్‌లో మొత్తం మూడు ఈవీఎం మిషన్లు ఉంటాయి. చిన్న పార్టీల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం ప్రతి ఒక్కరికీ రాజకీయ చైతన్యం, జర్నలిస్టు, విద్యార్థి, ప్రజా సంఘాలు, కుల సంఘాల నుండి వచ్చిన వారు కావడం. దానికి తోడు ఉద్యమ పోరాటం, బహుజన సిద్ధాంతాలతోనే ఉద్యమాలకు పోరాటంతో డబ్బున్న అభ్యర్థులు 5లక్షల నుండి 10లక్షల వరకు ప్రలోభాలకు గురి చేసినా లొంగకుండా ప్రధాన అభ్యర్థులకు తలనొప్పిగా మారిన ప్రతి పక్ష ఓటు బ్యాంక్. ఓట్ల చీలికతో కాంగ్రెస్, బీజేపీకి ప్రమాదంగా మారవచ్చు. గౌడ్స్ కూడా బరిలో ఉండడం కాంగ్రెస్ అభ్యర్థికి ప్రమాదమే అని తెలుస్తోంది. బీఆర్ఎస్ కు ప్రమాదకారిగా మారిన రోడ్ రోలర్, చపాతీ రోలర్, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థుల పేర్లు దేవిరెడ్డి సుధీర్ రెడ్డిగా ఉండడం విశేషం. బీసీ, ఎస్సీ, ఎస్టీల చైతన్యం కూడా ఎక్కువగా ఉండడం. బీసీ ఉద్యమ కారుడు, జర్నలిస్టుగా బరిలో ఉన్న వ్యక్తితో ప్రధాన పార్టీలకు పొంచి ఉన్న ప్రమాదం. మొత్తం 5,66,687మంది ఓటర్లలో తీర్పు ఎవరిదో తెలియాలి అంటే డిసెంబర్ 3 వరకు ఆగాల్సిందే.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
13
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
మంగళవారం | నవంబర్ 28, 2023 | www.navatelangana.com

కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి



● కృష్ణారావు సతీమణి లక్ష్మీబాయి
నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సతీమణి లక్ష్మీబాయి అన్నారు. సోమవారం బాలాజీనగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే గెలుపు కోసం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సతీమణి లక్ష్మీబాయి, కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావుతో కలిసి బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని వివేక్ నగర్, బాలాజీనగర్‌లలో ఎమ్మెల్యే గెలుపే లక్ష్యంగా ఆమె ఇంటింటికి విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, కార్యదర్శి వెంకటేష్ చౌదరి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనితా శ్రీపాద, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

శివాలయాలలో కార్తీక శోభ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకొని సోమవారం కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలోని పలు ప్రాంతాల్లోని శివాలయాలు శివనామ స్మరణతో మారుమ్రోగాయి. రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గురుమూర్తినగర్‌లో గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున శివాలయంలో గిరినగర్‌లోని హనుమాన్ దేవాలయంలో ఉదయం వేకువ జాము నుండే పరిసర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆంజనేయ శాస్త్రి, చైర్మన్ ఓంకార్ రెడ్డి, సభ్యులు వెంకటయ్య, మనోజ్ రెడ్డి, శ్రీనివాస్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

గాంధీని భారీ మెజార్టీతో గెలిపించాలి

● వివేకానందనగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వై. హరినాథ్
నవతెలంగాణ-కూకట్‌పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీకి మద్దతుగా, వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వర నగర్‌లో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్, వై.హరినాథ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి అరికెపూడి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో వివేకానంద నగర్ డివిజన్‌లో ప్రభుత్వ విప్ గాంధీ, కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావుల ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలైనటువంటి రోడ్లు, డ్రయినేజీ, మంచి నీటి సౌకర్యం మీ కండ్ల ముందు కనబడుతుందని, వృద్ధాప్య పెన్షన్లు, కళ్యాణలక్ష్మి వంటి అనేక పథకాలు బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. కాబట్టి ఈ అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే, కారు గుర్తు పై ఓటు వేసి అరికెపూడి గాంధీని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఈవీఎం మిషన్ ద్వారా ఓటు వేసే విధానం, అభ్యర్థి గాంధీ సీరియల్ నంబర్ వివరిస్తూ ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జి.సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, యాదగిరి, శ్యామ్ రాజ్, అశోక్, నరేందర్, కుమార్ నాయక్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపించండి సైనికుడిలా పనిచేస్తా



● కూన శ్రీశైలం గౌడ్
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం షాపూర్ నగర్ మార్కెట్‌లో కుత్బుల్లాపూర్ బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ఈవీఎం బ్యాలెట్‌లో ఒకటో నంబర్ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి, గెలిపించాలని ఓటర్లను కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిడ్డగా ఈ ప్రాంతం అభివృద్ధికి సేవకుడిలా పనిచేస్తానని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ఎమ్మెల్యే రామచంద్ర గౌడ, మాజీ ఎమ్మెల్యే ఆనంద్ గౌడ, నాయకులు దుర్యోధన్ రావ్, నాగిళ్ల శ్రీనివాస్, చౌడ శ్రీనివాస్, పత్తి రఘుపతి,రాజేష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓటేయండి



● మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సంక్షేమం అభివృద్ధిని చూసి ఓటేయాలని 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సూరారం కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. ఇంటి ఇంటికి వెళ్లి బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను వివరించారు. కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కె.పి వివేకానంద్‌ని, నవంబర్ 30న జరిగే ఎన్నికలలో ఓటర్లు మూడో నెంబర్ పై ఓటు వేసి మూడోసారి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగింపు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ని మరోసారి సీఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలు కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ నేత సంతోష్ గౌడ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అల్వాల్ సర్కిల్ బీజేపీ సీనియర్ నాయకులడు కట్టూరి సంతోష్ గౌడ్ జన్మదిన వేడుక సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాల నడుమ ఆయన కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి పూల బొకే, శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లి కార్జున గౌడ్, శేఖర్, కృష్ణా రెడ్డి, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు దొందు దొందే



● బీజేపీ రాష్ట్ర నాయకులు రాజా కొట్టే సదానంద్
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ ప్రజలను మోసం చేయడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందు దొందేనని బీజేపీ రాష్ట్ర నాయకులు రాజా కొట్టే సదానంద్ విమర్శించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌కు మద్దతుగా కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి కొట్టే రాధిక సదానంద్, బీజేపీ శ్రేణులతో కలిసి రంగనగర్, శ్రీ సాయి కాలని, పట్వారి ఎన్‌క్లేవ్, భగత్ సింగ్ నగర్, దొబిగాట్, చంద్ర నగర్, చింతల్ ప్రాంతాలలో ప్రచారం ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు బ్యాంకు రాజకీయాలు, ప్రజలను మోసంచేయడంలో ఆ రెండు పార్టీలు, నేతలు పట్టభద్రులని ఆరోపించారు. బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్‌కు కమలం పువ్వు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కొలన్ హన్మంత్ రెడ్డిని గెలిపించాలి

● కాంగ్రెస్ యువ నాయకులు కె.పి విశాల్ గౌడ్
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



ఎన్నికల ప్రచారంలో భాగంగా 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ, రుక్మిణి ఎస్టేట్స్, వెంకన్నహిల్స్, న్యూ వివేకానంద నగర్, శ్రీనివాసనగర్, సాయినగర్, శివారెడ్డి కాలనీ, భూమిరెడ్డి కాలనీలో పాదయాత్ర చేస్తూ ఇంటింటి ప్రచారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్‌గౌడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్‌గౌడ్ మాట్లాడుతూ కాలనీలలో సీసీ రోడ్డు, యూజీడీ లైన్లు, నాలాకు ఇరువైపులా రిటైనింగ్ వాల్‌ను ఏర్పాటుచేసి, శివారెడ్డి నగర్ వద్ద బ్రిడ్జిని నిర్మించడం జరిగిందన్నారు. ఇక ముందు కూడా ఈ కాలనీల్లో అభివృద్ధి పనులకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. కావున ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గార శ్రీనివాస్, బిజిలి కృష్ణ, సంపత్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బలవంతరెడ్డి, జంగయ్యగౌడ్, అప్పలనాయుడు, బసవరాజ్, రామకృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
మంగళవారం | నవంబర్ 28, 2023 | www.navatelangana.com

దానంను గెలిపించాలని ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖైరతాబాదు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్ బంజారాహిల్స్ డివిజన్ ఎమ్మెల్యే కాలనీ అసోసియేషన్ సభ్యులనూ వారి కార్యాలయంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కలిసి కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. సానుకూలంగా స్పందిస్తూ ఎమ్మెల్యే కాలనీ సభ్యులందరూ పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. సోమాజీగూడ డివిజన్ ఎంఎస్ మక్తలో ఆత్మీయ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ సంగీత శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు హైమద్, బీఆర్ఎస్ శ్రేణులు కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

ప్రజల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



● కాంగ్రెస్ యువ నాయకులు కె.పి విశాల్ గౌడ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని .పేద బడుగు బలహీన వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ యువ నాయకులు కె.పి విశాల్ గౌడ్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్, ఇంద్రసింగ్ నగర్, వాణినగర్, మహేంద్రనగర్, కాకతీయ నగర్, మాణిక్యనగర్‌లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్ గౌడ్ పాదయాత్ర చేస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి. విశాల్‌గౌడ్ మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఎవరికైనా వచ్చాయా అని ప్రశ్నించారు. ఇళ్లు ఉన్న వారికే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చారని అన్నారు. దళితబంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు పథకాలు ఎవరికైనా వచ్చాయా అని ప్రజలను అడిగారు. మాటల గారడీతో పూట గడుపుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలంటే ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డిని గెలిపిస్తే ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్‌రావు, ఐలయ్య, హరికృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసే పార్టీలను పాతరేయండి



● బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రాష్ట్ర ప్రజలను మోసం చేసే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను పాతరేయాలని , మీ ఇంటి బిడ్డగా వస్తున్న నన్ను ఆశీర్వదించాలని మాజీ ఎమ్మెల్యే కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూనా శ్రీశైలం గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి లోని గిరినగర్, గురుమూర్తి నగర్, గూడెన్ మెట్, ఎపిహెచ్‌బీ కాలనీ, బీజెఆర్ నగర్, ఇందిరా గాంధీ నగర్ బస్తీల్లో, చింతల్ డివిజన్ పరిధి భగత్ సింగ్ నగర్‌లో కర్ణాటక ఎమ్మెల్యే రామచంద్ర గౌడ, మాజీ ఎమ్మెల్యే ఆనంద్ గౌడ, బీజేపీ శ్రేణులతో కలిసి ప్రచారంలో జోష్ పెంచారు. ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో ఒకటో నంబర్ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచాక ప్రథమంగా రంగారెడ్డి నగర్ నుండి ప్రశాంత్ నగర్ వరకు ఐడీపీఎల్ స్థలం మీదుగా రోడ్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్టేనని బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మళ్లీ ఐదేండ్లు ధృతరాష్ట్రుల పాలన ను చూడాల్సి వస్తుందని ప్రజలు ఆలోచించి విలువైన ఓటు హక్కును ప్రజా సంక్షేమానికి పాటుపడే నాయకుడికి పట్టం కడతారని తనను ఆదరించి మరోసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. పలు ప్రాంతాల్లోని వృద్ధులకు పాదాభివందనాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కొట్టే సదానందం, చింతల్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి కొట్టే రాధిక, పలు డివిజన్ల ఇన్‌చార్జులు గరిగె శేఖర్ ముదిరాజ్, మోటె శ్రీనివాస్ యాదవ్, పరుష వేణు, పత్తి సతీష్, వెంకట్, జగన్ మోహన్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

30న చేతికి ఇంకు 3న రాష్ట్రమంతా పింకు

● కార్పొరేటర్ జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జరగబోయే ఎన్నికల్లో 30వ తేదీన చేతికి 3వ తేదీన రాష్ట్రమంతా పింకు అని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ కార్యకర్తల్లో జోష్ నింపారు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్, మగ్దుమ్ నగర్, బీరప్ప నగర్, దేవమ్మ బస్తీ, సంజయ్ పురి కాలనీ, అంజయ్య నగర్ షిరిడి హిల్స్ జగద్గిరి నగర్ సోమయ్య నగర్ మైసమ్మ నగర్, రాజీవ్ గృహకల్ప కాలనీ, శివనగర్ పలు ప్రాంతాలలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారంలో జోరు పెంచారు. స్థానిక ఎమ్మెల్యే, కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కె.పి.వివేకానంద్‌ను కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మ్యానిఫెస్టో కరపత్రాన్ని ఓటర్లకు పంచుతూ అభ్యర్థిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడుతున్నారని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల్లో తప్ప మళ్లీ ప్రజలకు కనిపించే సాహసం కూడా చేయలేరన్నారు. కారు నిఖ్కాసైనా సర్కారు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, యువజన



విభాగం నాయకులు కొలుకుల జైహింద్, బి.సి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లగోపుల బాబుగౌడ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు బింగి ఇందిరా గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ రషీద్, ఓరుగంటి కృష్ణ గౌడ్, మహిళా నాయకురాలు సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని భారీ మెజారిటీతో గెలిపించాలి

● కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీని ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్టలో బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ గెలుపు కొరకు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కంచర్ల చంద్ర శేఖర్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ గత తొమ్మిదిన్నరేండ్లుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతరం సేవచేసిన నాయకుడు అరెకపూడి గాంధీ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలో సుమారు 100 కోట్లకు పైగా నిధులు వెచ్చించి డివిజన్ లోని అన్ని కాలనీలలో సౌకర్యవంతమైన రహదారులు, తాగు నీటి సౌకర్యం, డ్రైనేజీలు, వరద నీటి కాలువలు, పార్కులు వంటి ఎన్నో మౌలిక వసతుల ను కల్పించారన్నారు. ప్రజలకు ఎంతో సౌలభ్యం లభించిందన్నారు. అభివృద్ధికి పాటుపడే గాంధీ కే మరోమారు ఓటు వేసి గెలిపించి హ్యాట్రిక్



విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో పోలీసులు ' ఫ్లాగ్ మార్చ్ '

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సీపీ, డీసీపీ ఆదేశాల మేరకు మేడ్చల్ ఏసీపీ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సూరారం, దుండిగల్ ఇన్స్పెక్టర్స్, 120 మంది సెంట్రల్ ఆర్మడ్ ఫోర్స్ సిబ్బందితో కలిసి కైసర్ నగర్, బౌరంపేట్ ప్రాంతాలలో " ఫ్లాగ్ మార్చ్ " నిర్వహించారు.

మేడ్చల్ ఏసీపీ వెంకట్ రెడ్డి

శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ ల వద్ద అప్రమత్తంగా ఉండాలని, శాంతి భద్రతలు , బహిరంగ ప్రదేశాల గురించి వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. క్రిటికల్ పోలింగ్ బూతులు, నార్మల్ పోలింగ్ బూతులు, రూట్స్ రూట్ మొబైల్స్ గురించి పూర్తి అవగాహన ఉండాలన్నారు. నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు



ప్రతి మండల పరిధిలో 24 గంటలు విధులు నిర్వహించాలన్నారు. సీసీ కెమెరాలు పని చేసేలా చూడాలన్నారు.

15

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

మంగళవారం | నవంబర్ 28 2023 | www.navatelangana.com

పదలాలిత్యం, భావసౌందర్యం లలిత సంగీతానికి ఆభరణాలు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

పదలాలిత్యం, భావ సౌందర్యం లలిత సంగీతానికి ఆభరణాలని రాష్ట్రఖజానా, గణాంక ఉపసంచాలకులు జి.వసుంధర అన్నారు. నవ్య నాటక సమితి ఆధ్వర్యంలో సుల్తాన్ బజార్ లోని శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో ఏవీ సావిత్రి స్మారక లలిత సంగీత పోటీలను ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. సామాన్య ప్రజల హృదయ గీతం లలిత సం గీతమన్నారు. ప్రముఖ గాయని డి. సురేఖమూర్తి మాట్లాడారు. ఆచార్య ఫణీంద్ర, డాక్టర్. నండూరి విద్యారణ్యస్వామి, ఏవీ సావిత్రి సోదరులు ఏవీ.రామారావు, నిష్టల సుధా మాల, నవ్య నాటక సమితి అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాదిగలను రాజకీయంగా సమాధి చేస్తున్న బీఆర్ఎస్

- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను చిత్తుగా ఓడించాలి
- జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మాదిగ దండోరా సంపూర్ణ మద్దతు
- మాదిగ దండోరా అధ్యక్షులు దోమల మల్లేష్ మాదిగ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

బీఆర్ఎస్ పార్టీ మాదిగలను రాజకీయంగా సమాధి చేస్తుందని మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు దోమల మల్లేష్ మాదిగ ఆరోపించారు.సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రకుల పేదల ఉన్నత చదువులకు సంక్షేమ హాస్టల్ భవనాలను నిర్మించి భోజన వసతులు కల్పించారని గుర్తు చేశారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో కొత్తగా హాస్టల్స్‌ను నిర్మించకపోగా ఉన్న హాస్టళ్లను నిర్వీర్యం చేసి చాలీచాలని వసతులతో ప్రైవేట్ బిల్డింగ్‌ల్లో లక్షల రూపాయలు అద్దెలు చెల్లిస్తూ సాంకేతిక కారణాలు చూపించి ప్రభుత్వ బిల్డింగ్‌లను ఖాళీ చేయించారని ఆరోపించారు.బీజేపీ ప్రభుత్వం దళిత వర్గానికి



చెందిన బంగారు లక్ష్మణ్ పార్టీ నిర్దాక్షిణీయంగా జాతీయ అధ్యక్ష పదవి నుంచి తొలగించారని గుర్తు చేశారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రకుల పేదలకు దేశంలో ఇందిరమ్మ ఇచ్చిన ఇండ్ల స్థలాలు, పొలాలు, ఉన్నత స్థానంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను ఉప ప్రధానిగా చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని కొనియాడారు. అందుకే మాదిగ దండోరా చరిత్ర ఆధారంగా కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మాటలు మరొకసారి నమ్మకుండా బీజేపీ, బీఆర్ఎస్‌లను చిత్తుగా ఓడించి, కాంగ్రెస్‌ని ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలిపించాలని మాదిగలకు ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాదిగ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జ శ్రీధర్, ఉపాధ్యక్షులు ఈదుల పరుశురాములు, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మీనా పాల్గొన్నారు.

బీసీ సంక్షేమం బీఆర్ఎస్ తోనే సాధ్యం

- బీఆర్ఎస్‌కు రాష్ట్ర బీసీ సంఘం సంపూర్ణ మద్దతు
- తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు ఎ.రాజేశ్వర్ యాదవ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

బీసీల సంక్షేమాభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు ఎ.రాజేశ్వర్ యాదవ్ అన్నారు. సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎ.రాజేశ్వర్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయలేని బీసీ సంక్షేమ పథకాలను కేవలం బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అందుకు జరగనున్న ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీల సంపూర్ణ మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ బీసీ వ్యతిరేక వైఖరి అవలంబిస్తుందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ నేతలు సోనియాగాంధీ, రాహుల్‌లు రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సీనియర్ నేతలకు అపాయింట్ మెంట్ ఇవ్వకుండా పార్టీలో తగు న్యాయం చేయకుండా తీవ్రంగా అవమానిస్తున్నారని ఆరోపించారు. బీసీల ఓట్ల కోసమే బీసీ ముఖ్యమంత్రి అని బీజేపీ పార్టీ కొత్త నాటకం మొదలు పెట్టిందని, పదేళ్లుగా అసెంబ్లీ, పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశపెట్టకుండా బీసీలను వంచిందని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు, కులగణన చేపట్టకుండా బీసీలపై కపట ప్రేమ చూపిస్తుందని విమర్శించారు.జరగనున్న ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు ద్రోహం చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను చిత్తుగా ఓడించి, తగిన బుద్ధి చెప్పాలని ఆయన బీసీలకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యక్షులు పూసల సత్యనారాయణ, కార్య దర్శి యు.నగేష్, సంయుక్త కార్యదర్శి లింగం, కార్యనిర్వాహక కార్యదర్శి సాయి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భారత భాగ్య సమృద్ధి యజ్ఞం



-హాజరైన తెలంగాణ గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

భాగ్యనగరంలోని సీతారాంబాగ్‌లో ఉన్న పురాతన శ్రీరామ మందిరంలో 45 రోజుల పాటు నిర్వహించిన భారత భాగ్య సమృద్ధి యజ్ఞం పూర్ణాహుతి కార్యక్రమానికిముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళ సై సౌందర్య రాజన్ హాజరయ్యారు.వారు మాట్లా డుతూ చిన్నారులకు ఆధ్యాత్మికత మార్గం చూపించాల్సిన అవసరం ఉం దన్నారు. భారత భాగ్య సమృద్ధియజ్ఞ నిర్వహణ ఎంతో మహత్తర కార్యం చేపట్టిన మాధవిలతను అభినందించారు. ఆక్టోబర్ 15 నుండి 27 నవంబర్ వరకూ 45 రోజుల పాటూ నిర్వహించిన భారత భాగ్య సమృద్ధి యజ్ఞం సోమవారం ముగిసింది. 45రోజుల పాటూ నిర్వహించబడిన యజ్ఞ సందర్శన సందర్భంగా రాష్ట్ర ప్రజ లందరూ ఆనందంగా ఉండాలన్నారు. యాగ నిర్వాహకురాలు మాధవిలత మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలి పారు.ఈ కార్యక్రమాలలో యాగ నిర్వాహకులు మాధవి లత కొంపెల్ల, ఛైర్మెన్, లోపముద్ర ఛారిటబులే ఫౌండేషన్‌తో పాటూ నిర్వాహక మండలి సభ్యులు యమన్‌సింగ్, ప్రమోద్ కుమార్, ఆర్‌యల్‌యన్‌రావు, పలువురు కార్యకర్తలు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని రైల్ ఢీ కొని ఓ వ్యక్తి మృతి..

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

గుర్తుతెలియని రైల్ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నాంపల్లి ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. ఫతేనగర్ రైల్వే స్టేషన్‌లో ఆదివారం మధ్యాహ్నం గుర్తుతెలియని రైలు ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు సమాచారం అందించారని చెప్పారు. ఆ వ్యక్తి వయసు 60-65 ఉంటాయన్నారు. అతని ఎడమచేతి చూపుడు వేలు ఇంతకుముందే కొద్దిగా కట్ అయి ఉందని, నడుముకు మూడు వరసల నల్లని మొలతాడు కలదు అన్నారు.ఎత్తు అందాద 5.5 చామన చాయ, నలుపు తెలుపు తల వెంట్రుకలు హైబ్రోస్ గడ్డము నలుపు తెలుపు గా ఉండి, బట్టలు. ఆరెంజ్ మెరూన్ కలర్, బ్లాక్ ప్యాంటు, క్రీమ్ కలర్ ఫుల్ షర్టు, వైట్‌ఫుల్ బనియన్ ధరించి ఉన్నాడు అన్నారు. మిగతా వివరాల కోసం ఫోన్ నెం.8712567449ను సంప్రదించవచ్చని చెప్పారు.

పిల్లలలోని ప్రతిభను గుర్తించి పోత్సహించాలి : జస్టిస్ రామలింగేశ్వర రావు

నవతెలంగాణ-కల్చరల్



తల్లి తండ్రులు పిల్లల లోని ప్రతి భను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం వుందని సమైక్య ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎస్. రామలింగేశ్వరరావు అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై ఆదివారం కమలాకర లలిత కళాభారతి, కమలాకర సంగీత నృత్య క్షేత్రం నిర్వహణ లో బాలరత్న పురస్కార ప్రదానం జరిగింది.ముఖ్య అతిది: గా జస్టిస్ రామలింగేశ్వర రావు పాల్గొని వివిధ రంగాలలో ప్రతిభావంతులైన బాలలకు బాల రత్న పురస్కారాలు బహూకరించి మాట్లాడారు.తెలుగు సంస్కృతిని కాపాడటంలో బాలలు ముందు ఉండాలనీ వారే దేశ భవిష్యత్ నిర్ణేతలు అన్నారు. తెలుగు విశ్వ విద్యాలయం పూర్వ రిజిష్టర్ ఆచార్య టీ.గౌరీ శంకర్ మాట్లాడుతూ పిల్లలకు బహుమతులు ఆక్షిజెన్ వంటివి అన్నారు. బీ. సీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వాకులాభరణం కృష్ణ మోహనరావు రచయిత్రిడాక్టర్‌కృష్ణకుమారి,కవయిత్రి శశీబాల తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 24 మహా బృంద కూచిపూడి నాట్య ప్రదర్శన

నవతెలంగాణ-కల్చరల్



రాబోయే డిసెంబర్ 24న. హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో కూచిపూడి కళా వైభవం పేరిట మహా బృంద నృత్య ప్రదర్శన భారత్ ఆర్ట్స్ అకాడెమీ ఏ.బి.సీ ఫౌండేషన్ నిర్వహణలో జరుగునున్నది. ఇందుకు సంబంధించిన గోడ పత్రికను విజయ వాడ లోని భవానీ ఐర్లాండ్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖామంత్రి రోజా విడుదల చేశారు. రోజా మాట్లాడుతూ తెలుగు వారి సంప్రదాయ నృత్య కళ కూచిపూడి నిజాతీయ స్థాయిలో మెగా ప్రదర్శన నిర్వ హిస్తున్న సంస్థలను అభినందించారు. సంస్థ ప్రతినిధు లు రమణారావు, లలితా రావు పాల్గొన్నారు.

జాన పద కథాంశంగా రాకుమారి స్వయంవరం



నవతెలంగాణ-కల్చరల్

భట్టి విక్రమార్క కథలు తెలుగు కథా సాహిత్యంలో విశిష్టమైనవి అవి వినని తెలుగు వారు నాడు లేరంటే అతిశయోక్తి కాదు. ఇప్పటికీ విసుగు చెందనీ విక్రమార్కుడు బేతాళుడు మాటలు నానుడిలో వున్నాయి. అట్టి భట్టి విక్రమార్క కథలో వొకటి గా పేర్కొంటూ నెల్లూరు సబ్బు రచించిన రాజకుమారీ స్వయంవరం నాటకం రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై వేంకటేశ్వర సురభి థియే టర్స్ వారిచే సురభి జయచంద్ర వర్మ దర్శకత్వం లో ప్రదర్శించారు. సామాన్యుడైన మాధవుడురాజకుమారిని ప్రేమించి ఆమె స్వయంవరం లో షరతులను అధిగమించి వివాహం చేసుకోవడం సాధ్యమేనా అన్న ప్రశ్నను విక్రమార్కను బేతాళుడు అడిగి చెట్టు ఎక్కి పోవడం కథాంశం. నాటకం లోని ప్రతి పాత్ర సందర్భోచిత నటనతో నాటకాన్ని ఆసాంతం వీక్షించే లా చేశారు.టికెట్ పై నాటక ప్రదర్శన అన్న నినాదంతో తెలుగు నాటకాన్ని పరిరక్షణకు కృషి చేస్తున్న రస రంజని నాటక సంస్థ నిర్వహణ లో ప్రదర్శన జరిగింది.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

అసెంబ్లీ ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఎన్నికల విధులను నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవీఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై



జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ గౌతమ్, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ ఎన్నికల అధికారులతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

'సనత్‌నగర్'లో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం

నవతెలంగాణ- జూబ్లీహిల్స్/ బేగంపేట



సనత్ నగర్ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిచి బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని, రాష్ట్రంలో 78/80 స్థానాలలో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం తలసాని శ్రీనివాస్ యాదవ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మంగళవారం చివరి రోజు ప్రచార కార్యక్రమం ఉందని పద్మా రావు నగర్, బన్సీలాల్ పేట, గాంధీ హాస్పిటల్, కళాసిగూడ, రాణిగంజ్, బేగంపేట్, పాటిగడ్డ బీఎస్సార్ నగర్, అమీర్‌పేట, బల్కంపేట, సనత్ నగర్‌ల మీదుగా చివరి ప్రచారం ముగుస్తుందన్నారు. కుల, మతాల ప్రజలు నన్ను ఎంతో ఆదరించి, హారతి పట్టి ఆశీర్వదిం చారన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పటి వరకు అనేకమందికి ఇచ్చామని, ఇంకా రాని వారు నిరాశ చెందవద్దని, ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇచ్చేవరకు నిరంతరం ఈ ప్రక్రియ కొనసాగు తుందన్నారు. ఇండ్లు రాని వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

క్రైస్తవుల సంక్షేమం కోసం పాటుపడే కాంగ్రెస్‌కు మద్దతు



నవతెలంగాణ-బంజారా హిల్స్

క్రైస్తవుల సంక్షేమం కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీకే రాబోయే ఎన్నికల్లో తన సంపూర్ణ మద్దతని ఇండియన్ క్రిస్టియన్ కౌన్సిల్ తెలిపింది. ఈ మేరకు సోమవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిల్ అధ్యక్షులు జోసెఫ్, గౌరవ అధ్యక్షులు విల్సన్ సింగంలు మాట్లాడారు. గత 10 ఏళ్ల కాలంలో తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ క్రైస్తవులను మోసం చేస్తూ క్రిస్టియన్ నామినేటెడ్ పోస్టులను ఎస్సీలకు కేటాయిస్తుందని దుయ్యబట్టారు. 2019 సంవత్సరంలో క్రైస్తవుల స్మశాన వాటికలకు 64 ఎకరాల భూమిని కేటాయిస్తూ జీవో తీసుకువచ్చిన ప్రభుత్వం అట్టి స్థలాన్ని ఇంతవరకు చూపించకపోవడం విచారకరమన్నారు. క్రైస్తవులకు ఇచ్చిన హామీలను నేరవేర్చలేక వైఫల్యం చెందిందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీలకు మైనారిటీ డిక్లరేషన్ ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు జరగబోయే ఎన్నికలలో మద్దతు ప్రకటిస్తూ తెలిపారు.

బండారి లక్ష్మారెడ్డికి ఎంఆర్‌పీఎస్ సంపూర్ణ మద్దతు



నవతెలంగాణ-ఓయూ

ఉప్పల్ నియోజకవర్గం హబ్సీగూడ హోటల్ స్వాగత్ గ్రాండ్‌లో సోమవారం ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సంద్రపల్లి వెంకటయ్య సభాధ్యక్షతన మాదిగల ఆత్మీయ సమ్మే ళనంలో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజక వర్గం ఎంఆర్‌పీఎస్ నాయకులతో సమావేశమయ్యారు. ఉప్పల్ నియోజక వర్గం భగాయత్‌లో మాదిగ భవన్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఎంఆర్‌పీఎస్ సమావేశంలో మాట్లాడుతూ ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు కోరిన విధంగా ఉప్పల్ భగాయత్‌లో మాదిగ భవన్ ఏర్పాటు కోసం స్థలం కేటాయింపునకు సంబంధించి మన ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి స్థల కేటాయింపుకు కృషి చేస్తానని, రూ.2 కోట్ల నా సొంత నిధులతో మాదిగ భవన్ నిర్మాణంలో భాగస్వామిని అవుతానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాదిగ సామాజిక వర్గంకోసం ఉప్పల్ నియోజకవర్గంలో మాదిగ భవన్ ఏర్పాటు అనేది గొప్ప విషయం అని, దాంట్లో నేను భాగస్వామ్యం అవడం అనేది నాకు చాలా సంతోషంగా ఉందని, ఇది ఒక గొప్ప అవకాశంగా భావించి గెలిచిన వెంటనే మాదిగ భవన్ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ సామాజిక వర్గం సంక్షేమానికి పెద్దపీట వేసిందని, దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని ఆలోచన దళిత పథకం అని, ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తుందని, ఎస్సీ సామాజిక వర్గం యొక్క పేదరికం రూపుమాఫీ, వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచి సమాజంలో ఆత్మగౌరవంతో బతకాలనే గొప్ప సంకల్పంతో ఎస్సీ సామాజిక వర్గం సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనంతరం నియోజకవర్గ ఎంఆర్‌పీఎస్ నాయకులు అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి ఎంఆర్‌పీఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్, కోర్ కమిటీ మెంబర్స్ నాగారం బాబు మాదిగ, మంచాల యాదగిరి, కుమ్మరి సంఘం యాదగిరి, మాజీ కౌన్సిలర్ ముత్యాల నరసింహ, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు భాగ్యమ్మ, సెక్రటరీ బొల్లం జ్యోతి, మేడ్చల్ జిల్లా సెక్రటరీ వేముల హరిబాబు, గద్దల దుర్గయ్య, గొర్ల జగన్, మైలారం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

11,12న నగరంలో మెగా క్రిస్మస్ కార్నివాల్



నవతెలంగాణ-బంజారా హిల్స్

డిసెంబర్ 11,12 తేదీల్లో నగరంలో మెగా క్రిస్మస్ కార్నివాల్ నిర్వహిస్తున్నట్లు యాపిల్ హోమ్ రియల్ నీడ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ నీలిమ ఆర్య తెలిపారు. బంజారాహిల్స్ తాజ్ డెక్కన్‌లో జరిగిన సమావేశానికి హాజరైన ప్రముఖ నిర్మాత, రచయిత, దర్శకుడు రామ్ గోపాల్ వర్మ (ఆర్జీవీ) టెక్స్‌టైల్ డిజైనర్ - లైఫ్ స్టైల్ కన్సల్టెంట్ రవిత మేయర్లు మెగా క్రిస్మస్ కార్నివాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం రామ్‌గోపాల్ వర్మ మాట్లాడుతూ తనకు సంబంధంలేని ఓ ప్రపంచానికి అతిథిగా విచ్చేసి తాను భాగస్వామి నవ్వుతున్నందుకు ఎంతో గర్వపడుతున్నానన్నారు. నిర్వాహకురాలు నీలిమా మాట్లాడుతూ గత రెండు సీజన్లు తాము సాధారణంగా నిర్వహించిన రాబోయే సీజన్‌లో ఫ్యాన్ ఇండియా లెవెల్‌లో ఈ మెగా క్రిస్మస్ కార్నివాల్ సీజన్‌నూ కొనసాగిస్తూ తాము సమాజం కొరకు చేస్తున్న సేవలు ముఖ్యంగా 2024లో యువతుల 'భద్రత' కోసం మిషన్ భద్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ వ్యవస్థాపకుడు వేణు ముప్పాల, నికుంజ్ జ్యువెలర్స్ వ్యవస్థాపకుడు సంజయ్ జైన్, ఫస్ట్ ఓవర్సీస్ సిటిజన్ ఇఫ్తేకర్ షరీఫ్ , నటుడు, దర్శకుడు, నిర్మాత, కెవి ప్రదీప్ డైరెక్టర్, నిర్మాత, రచయిత విసు కెఎల్ యూనివర్సిటీ డైరెక్టర్, డాక్టర్ నీలిమ వేముల వ్యవస్థాపకుడు నీమాక్స్ లక్షెకేలు పాల్గొన్నారు.

కుల, మతాలకు అతీతంగా పద్మారావుకు మద్దతు



బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపిన మైనారిటీలు

నవతెలంగాణ-ఓయూ


మైనారిటీల సంక్షేమానికి గతంలో ఎన్నడూ లేని రీతిలో ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యతను కల్పిస్తోందని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ మైనారిటీ సంఘాల సమావేశం ఆదివారం రాత్రి వారసిగుడలో కౌసర్ మజిద్ సమీపంలో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వివిధ సంక్షేమ పథకాలు, ప్రయోజనాలతో పాటు తాను సైతం వ్యక్తి గతంగా మైనారిటీకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తున్నానని తెలిపారు. కేవలం రాజకీయాలు, ఓట్ల కోసం కాకుండా ప్రజలను నిరంతరం అండదండగా నిలిచా మని, భారీ ఆధిక్యతను కల్పించాలని పద్మారావు గౌడ్ అన్నారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మహమ్మద్ ఇంతియాజ్ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాలకు న్యాయం చేకుర్చుతున్నారని, మైనారిటీల ప్రయోజనాలని పరిరక్షిస్తున్నారన్నారు. మాజీ డిప్యూటీ మేయర్, బీఆర్ఎస్ సీనియర్ నేత బాబా ఫసిఉద్దిన్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో మాత్రమే మైనారిటీ లకు తగిన గౌరవం లభిస్తోందన్నారు. పేదల కష్టసుఖాలను తెలుసుకొని ఆదరిస్తున్న పద్మారావు గౌడ్‌కు హ్యాట్రిక్ విజయాన్ని చేకూర్చాలని కోరారు. కార్పొరేటర్లు కంది శైలజ, సామల హేమ, రాసురి సునీత, నేతలు కలీం, ముజాఫర్, బాబా మస్తాన్, మునావర్ తదితరులు పాల్గొన్నారు.కాగా వివిధ మైనారిటీ సంఘాల నేతలు, ప్రతినిధులు ఈ సందర్భంగా సికింద్రాబాద్ నియోజక వర్గంలో పద్మారావు గౌడ్ అందిస్తున్న సేవలను గుర్తు చేసుకొని ఆయనకే మద్దతు తెలుపుతామన్నారు.

కులాలు, మతాలకు అతీతంగా మద్దతు పద్మారావు గౌడ్

బీఆర్ఎస్‌కి కులాలు, మతాలకు అతీతంగా అన్ని వర్గాల నుంచి సానుకూలత లభిస్తోందని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ క్రైస్తవ సంఘాల నేతలు, పాస్టర్ల సమావేశం ఆదివారం రాత్రి సీతాఫలమండీలో సమావేశంలో పద్మారావు గౌడ్ అన్నారు. అన్నివర్గాలకు సంక్షేమ ఫలాలను అందించిన ఘనత ప్రభుత్వానిదేనని పద్మారావు గౌడ్ అన్నారు. కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, రాసురి సునీత, నేతలు రామేశ్వర్ గౌడ్, కిరణ్ కుమార్ గౌడ్, కృపానందం పాల్గొన్నారు.

హ్యాట్రిక్ తో మరో సంచలనం

సికింద్రాబాద్ నియోజకవర్గం తెలంగాణా వాదానికి ఆది నుంచే కేంద్రంగా నిలిచిందని, తమ హ్యాట్రిక్ ద్వారా మరో సంచలన విజయాన్ని ప్రజలు అందించ నున్నారని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సోమవారం సీతాఫలమండీలో స్థానిక కార్పొరేటర్ సామల హేమతో కలిసి సీతాఫలమండీ డివిజన్ లోని సవరాల బస్తీ, శ్రీనివాస్ నగర్, స్కందగిరి ప్రాంతాల్లో ఎన్నికల ప్రచార పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు. పదేళ్లుగా సికింద్రాబాద్ ప్రజలకు నిరంతరం సేవలు అందించామని, కేవలం ఎన్నికల సందర్భాల్లో మాత్రమే ప్రజల వద్దకు వచ్చే నాయకులను, పార్టీలను నమ్మరాదని సూచించారు. సికింద్రాబాద్ నియోజక వర్గంలోని అయిదు డివిజన్ల మధ్య మెజారిటి సాధించేందుకు పోటీలు నెలకొనడం తమ పార్టీ కార్యకర్తల ఆత్మ విశ్వాసానికి దర్పణమని అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం అన్ని రంగా ల్లో పురోగమించిందని తెలిపారు. కార్పొరేటర్లు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ప్రచార హెూరు లిక్కర్ జోరు నేటి సాయంత్రంతో బంద్

నవతెలంగాణ-బంజారాహిల్స్

నేటి సాయంత్రంతో ఖైరతాబాద్ నియోజక వర్గంలోని 258 బూతులలో బ్యాలెట్ బాక్సులను రూములో సిద్ధంగా అలాగే ప్రత్యేకంగా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రణాళిక సిద్ధం చేసి ఓటు వేయడానికి అన్ని వర్గాల ప్రజలు శాంతియుతమైన వాతావరణ ఏర్పాటు చేసినట్టు రైటర్నరాధికారి దత్తాత్రేయ దొండ్రే (ఐఏఎస్) తెలిపారు.నేటి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే ప్రచార హెూరు లిక్కర్ జోరు రెండు మూడు రోజుల పాటు బంద్ ఎన్నికల అనంతరం డిసెంబర్ మూడో తేదీన జరిగే కౌంటింగ్ ప్రక్రియా అనంతరం మళ్లీ సంబరాలు చేసుకునే సందడి కనిపించే



వరకు వేచి చూడాల్సిందే.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
15
మంగళవారం | నవంబర్ 28 2023 | www.navatelangana.com

తెలంగాణ అభివృద్ధి చెన్నైలో ఉన్న రజనీకి తెలిసింది

ఇక్కడ ఉన్న గజినీలకు తెలియలేదు

- ఓటమి భయంతో కిషన్ రెడ్డి లక్ష్మణ్ బకరాలను పోటీలో నిలబెట్టారు
- ముషీరాబాద్ లో చాలా అభివృద్ధి చేశాం ..ఇంకా చాలా చేస్తాం
- బడుగు బలహీన వర్గాల బిడ్డ ముఠాగోపాల్‌ను గెలిపించండి
- ఐటీ శాఖ మంత్రి కేటీఆర్

నవతెలంగాణ - ముషీరాబాద్

తెలంగాణ అభివృద్ధి చెన్నైలో ఉన్న సూపర్ స్టార్ రజనీ కాంత్‌కు తెలిసింది కానీ ఇక్కడే ఉన్న గజనీలకు తెలియ లేదని ఓటమి భయంతోనే కిషన్ రెడ్డి డాక్టర్ లక్ష్మణ్ పోటీ నుంచి తప్పుకున బకరాలను నిలబెట్టారని ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గ అభ్యర్థి ఎమ్మెల్యే ముఠా గోపాల్ తో కలిసి రాంనగర్ చౌరస్తా, బోలక్ పూర్ లలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలోనే రాష్ట్రం అగ్రభాగంలో నిలిపిన ఘనత కేసీఆర్ దేనన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 24 గంటల కరెంటు ఇచ్చామని, డిసెంబర్ మూడో తేదీ తర్వాత 24 గంటల కరెంటుతో పాటు 24 గంటల మంచినీటి సరఫరా చేసే బాధ్యత తీసు కుంటామన్నారు. హైదరాబాద్ అందరికీ అన్నం పెట్టే అమ్మ లాంటిదని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి గా కిషన్ రెడ్డి అంబర్ పేట్ కు ఒక రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. ఓటమి భయంతోనే కిషన్ రెడ్డి, లక్ష్మణ్, అసెంబ్లీ పోటీలో నిలబడకుండా బకరాగాల ను నిలబెట్టారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ లో వర్షాలు వస్తే ఒక రూపాయి కూడా ఖర్చు చేయలేదని, వర్షాలు గుజరాత్ లో వేస్తే కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధి చెన్నైలో ఉన్న సూపర్ స్టార్ రజనీకాంత్ కు



తెలిసింది కానీ ఇక్కడే ఉన్నా మన గజినీ గలకు తెలియలేదు అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం లో మంచిగా పని చేసే మంచి నాయకుడు ఎమ్మెల్యే ముఠా గోపాల్ బడుగు బలహీన వర్గాల బిడ్డ ను గెలిపించాలని కోరారు. ముషీరాబాద్ అభివృద్ధికి ఎన్నో సూచనలు చేశారని ఇంద్ర పార్క్ అభివృద్ధి పార్కులో ఔషధ మొక్కలు స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు, ఇందిరా పార్క్ నుంచి బుద్ధుడి విగ్రహం వరకు కేబుల్ కార్ వ్యవస్థను పెట్టాలని ఎమ్మెల్యే కోరారు అని తెలిపారు. ముషీరాబాద్ లో డిగ్రీ కాలేజ్ ఏర్పాటుకు సిఫార్సు చేయడం జరిగిందన్నారు బాకారంలో అత్యధిక హగులతో వైకుంఠధామం ఏర్పాటు చేస్తామన్నారు. దోమల గూడా అశోక్ నగర్ ప్రాంతంలో నాలా సరిపోవడం లేదని ఎమ్మెల్యే కోరగా నూతన నాలాను నిర్మిస్తాం అని తెలిపారు. ఎన్టీఆర్ స్టేడియంలో అభివృద్ధి చేస్తామన్నారు. నియో జకవర్గంలో చాలా అభివృద్ధి చెందిందని ఇంకా చేయాల్సింది చాలా ఉంది అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నగరంలో 36 ఫ్లైఓవర్లు నిర్మించామని తెలిపారు . గతంలో నరేంద్ర మోడీ నగరానికి వచ్చినప్పుడు నల్లధనాన్ని తీసుకువచ్చి జన్ ధన్ ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాన ప్పుడు 4వందలు ఉండే సిలిండర్ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిది వందలు పెంచి రూ1200 చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ మూడో తేదీ తర్వాత నరేంద్ర మోడీ పెంచిన ఎనిమిది వం దలు కెసిఆర్ భరించి కేవలం రూ. 400 కే ఆడపడుచులకు సిలిండర్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఇంటి కోడళ్లతో పాటు 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళలకు సౌభాగ్య లక్ష్మి పేరిట రూ. 3 వేల రూపాయలు ఇస్తామన్నారు. వృద్ధాప్య పింఛన్లను రూ5 వేలకు పెంచి ఇస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డులు ఉన్నవారికి సన్నబియ్యం అందించి, కార్డు లేని వారికి జనవరిలో కొత్త రేషన్ కార్డులు అందిస్తామన్నారు. హిందువులు, ముస్లిం, క్రిస్టియన్లకు స్మశాన వాటికకు భూమి కేటాయిస్తామన్నారు. హైదరాబాద్ బాగుండాలంటే స్థిరమైన ముఖ్యమంత్రి ఉండాలని ఆకాంక్షించారు. మెడ తెగిన ఢిల్లీకి తలవంచమని స్పష్టం చేశారు. ఎవరు ఎన్ని మాటలు చెప్పినా సెక్యూలిజంగానే ఉంటామన్నారు. 55 సంవత్స రాలు అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మళ్లీ మళ్లీ మోసం చేసిందని చెప్పారు. అలాంటి పార్టీలకు ఓటు వేసి మోసపోవద్దని సూచించారు. నవంబర్ 30వ తేదీ కారు గుర్తుకు ఓటు వేసి కాలేరు వెంకటేష్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ రోడ్ షోలో, ఎమ్మెల్సీ ప్రభాకర్, యువనాయకులు ముఠా జైసింహ, తదితరులు పాల్గొన్నారు





ఘనంగా తిరుమల శ్రీనివాసుని కళ్యాణం

హాజరైన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

నవతెలంగాణ - ముషీరాబాద్



భక్తి టీవీ ఎన్టీఆర్ స్టేడియంలో అతి ప్రతిష్టా త్మకంగా చేపట్టిన కోటి దీపోత్సవ కార్యక్రమం 14వ రోజు విశేష పూజలు కార్యక్రమాలతో ముగిసింది. ముఖ్యంగా 14వ రోజు ముగింపు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యారు. సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా తిరుమల శ్రీనివాసుని కళ్యాణం వేద పండితులు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు పల్లకి వాహన సేవ నిర్వహించారు. వేదికపై శ్రీశైల మల్లికార్జున, భద్రాద్రి రామచంద్ర స్వామి వారి దర్శనం వేద పండితులు కల్పించారు. తిరుమల శ్రీనివాసుని కళ్యాణం అనంతరం ముఖ్యఅతిథి ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ. కోటి దీపోత్సవ కార్యక్రమం తో హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియం, దీపాల కాంతులతో వెలిగిపోతోంది అని తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం అన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

బాల్యాన్ని బలహీనం చేస్తున్న బంధాలు

డా.హిప్నో పద్మా కమలాకర్, జి.కృష్ణవేణి

నవతెలంగాణ-హైదరాబాద్

బాల్యాన్ని బలహీనం చేస్తున్న బంధాలని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్, జి.కృష్ణవేణి అన్నారు. నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నవంబర్ 14బాలల దినోత్సవం సందర్భంగా ముషిరాబాద్ బాలికల రెయిన్‌బో హెూంలోఆటలు, పాటలు పోటీలు నిర్వహించారు. సోమ వారంజి.కృష్ణవేణీ, అన్నపూర్ణ స్పాన్సర్ చేయగా బాలికలకు బహుమ తులు, పుస్తకాలు,సర్టిఫికెట్లు, 70 మంది బాలికలకు వింటర్ లోషన్‌లు అందజేసారు. తేనెలొలుకు బాల్యం నిత్యనూతన మధుర జ్ఞాపకమ న్నారు'.కానీ నేటి సమాజం చేదు బాల్యం గా మిగులుస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. చిన్నారులంటేనే అల్లరికి చిరునామాని తెలిపారు.ఆటలోనే మంచి చెడు నేర్చుకోవచ్చన్నారు. మంచి గుణాలు అలవర్చుకుంటేజీవితంలోపైకి ఎదుగుతాము రని ఆటలతో తెలుసు కుంటారన్నారు.ఉన్నతవ్యక్తిత్వం, సానుకూల భావాలు, ఇతరుల



అవసరాలు గుర్తిం చడం, స్నేహతత్వం, సాయపడే గుణం... మొదల్కొ నవి పోటీ తత్వం ద్వారా అలవడ తాయి న్నారు. నేటి బాలలే రేపటి సమా జానికి బలమని చెప్పారు. భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే కలలు, ఆశలు పిల్లల విషయంలో కలగానే మిగిలిపోతుందన్నారు. డ్రగ్ కల్చర్, లైంగిక వేధింపులకు బాల్యం బలి అవుతుందన్నారు. జీవితాన్ని ఎలా చూడాలో, ఎలా నెగ్గుకు రావాలో తెలియకపోవడం వల్ల మానసిక ఒత్తిళ్లకు లోనవుతున్నారన్నారు. బాలలు బాగా చదువుకుని, జీవితంలో ఉన్నతంగా రాణించాలన్నారు. నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ పుస్తకాలు అందించారు. రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చేయించారు.